K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 190, పేజీలు - 09
ఆదివారం, అక్టోబర్ 08, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కేసీఆర్‌కు సెంటిమెంట్

# కలిసొచ్చేనా.?

### కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయ్యేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సెంటిమెంటు.. కేసీఆర్‌కు ఇది బాగా కలిసి వచ్చే పదం. ఆయన ఏ పని చేసినా సెంటిమెంట్ చూసుకుంటారు. కలిసి వచ్చే పనులనే చేస్తారు. చివరకు హరితహారంలో కూడా తనకు కలిసివచ్చే మొక్కనే నాటారు. ఇక పథకాల ప్రారంభం, పార్టీ కార్యాలయాల ప్రారంభం, టికెట్ల కేటాయింపు, జిల్లాల పునర్విభజన ఇలా అన్నీ తనకు కలిసివచ్చేలా చేసినవే. యజ్ఞాలు, యాగాలు, సెంటిమెంటును బాగా నమ్మే కేసీఆర్ ఈసారి ఎన్నికల ప్రచారం కూడా తన సెంటిమెంట్ ప్రకారం ప్రారంభించాలని భావిస్తున్నారు. సెంటిమెంట్ కొలిసి వస్తే కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం.

#### వరంగల్ సెంటిమెంట్

వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం కేసీఆర్ ద్విముఖ వ్యూహం అమలు చేస్తున్నారు. తాను అమలు చేస్తున్న సంక్షేమాన్ని కొనసాగిస్తూనే ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా కొత్త పథకాల అమలుకు శ్రీకారం చుడుతున్నారు. తొలుత ఈ నెల 16న వరంగల్‌లో ఎన్నికల శంఖారావం పూరించనున్న ఆయన ఆ తర్వాత వరుస ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. పూర్తిస్థాయిలో అభ్యర్థులను ప్రకటించి అన్ని నియోజకవర్గాలను చుట్టేలా ప్రణాళిక ఖరారు చేస్తున్నారని సమాచారం. అయితే తాను సెంటిమెంట్‌గా భావించే వరంగల్‌నుంచి సభలు మొదలుపెట్టి రాష్ట్రమంతటా ఎన్నికల ప్రచారం ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ పార్టీ వరంగల్‌లో ఎప్పుడు సభ నిర్వహించినా భారీగా సక్సెస్ అవుతుంది. సీఎం కేసీఆర్‌కు కూడా వరంగల్ ఒక సెంటిమెంట్ కావడంతో అక్కడే మేనిఫెస్టోను ప్రకటించాలని భావిస్తున్నారు.

#### ఓరుగల్లు నుంచే సమరశంఖం

వరంగల్ సభలోనే తెలంగాణ ఎన్నికలకు కేసీఆర్ సమర శంఖారావం పూరించనున్నారు. ఇప్పటికే టికెట్ల కేటాయింపులో విపక్షాలకు రెండు నెలల ముంద ఉన్నారు. ఒకేసారి 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. విపక్ష కాంగ్రెస్, బీజేపీ ఇంకా టికెట్ల కేటాయింపు కసరత్తులోనే ఉన్నాయి. ఈనేపథ్యంలో ప్రచారంలోనూ ముందుండాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఈలోగా ఎన్నికల షెడ్యూల్ కూడా వచ్చే అవకాశం ఉండటంతో వరంగల్ సభ పూర్తిగా పార్టీ కార్యక్రమంగా సాగనున్నది.

#### మహిళా ఓటర్లు ఎక్కువ

ఎన్నికల కమిషన్ ప్రకటించిన తాజా ఓటర్ల తుది జాబితాలో మహిళా ఓటర్లే 76 నియోజకవర్గాల్లో మెజార్టీలో ఉన్నారు. ఆయా నియోజకవర్గాలలో గతంలో కూడా మహిళా ఓటింగ్ శాతమే ఎక్కువగా నమోదైంది. దీంతో వారిని ఆకట్టుకుంటే తప్పకుండా గెలుపు సాధ్యం అవుతుందని సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. మహిళలే లక్ష్యంగా భారీ పథకాలు

6లో ▶

## కాంగ్రెస్ కులగణన అస్త్రం

- ఎన్నికల ముందు కులగణన అంశాన్ని ఎత్తుకున్న కాంగ్రెస్
- రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కులగణన చేయనున్నట్లు వెల్లడి
- ఇటీవల కులగణన రిపోర్ట్‌ను విడుదల చేసిన బిహార్

6లో ▶



## మరింతగా దిగజారిన ఢిల్లీ గాలి నాణ్యత

### - 231 ఏక్యూఐగా నమోదు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత మరింతగా దిగజారింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ లో 231గా నమోదైంది. శనివారం ఉదయం 9 గంటలకు ఏక్యూఐ 231 వద్ద ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దేశ రాజధానిలో కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర సర్కారు చర్యలు ప్రారంభించిన మరుసటి రోజే ఢిల్లీ గాలి నాణ్యత పూర్ స్థాయికి పడిపోయింది. ఏక్యూఐ 0-50 వరకు ఉంటే ఉత్తమంగా చూస్తారు. ఏక్యూఐ 51-100 ఉంటే సంతృప్తికరం, ఏక్యూఐ 101-200 ఉంటే మోడరేట్,

6లో ▶

## 6 గ్యారంటీలే కాదు తులం బంగారం కూడా

### - కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటన.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే సంచలన పథకాలను ప్రకటించింది. సోనియా గాంధీ ద్వారా ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. అయితే అవి పూర్తి స్థాయి మేనిఫెస్టో కాదు. దీనిపై ఇప్పటికీ కసరత్తు చేస్తున్నారు. ఈ మేనిఫెస్టోలో మరిన్ని సంచలన విషయాలు పథకాలు ఉండేలా చూసుకుంటున్నారు. అందులో భాగంగా పేద కుటుంబాల్లో పెళ్లి జరిగితే ముఖ్యంగా అమ్మాయి పెళ్లికి తులం బంగారం ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది సంచలనాత్మక పథకం అవుతుందని

6లో ▶

## చంద్రబాబుకు మద్దతుగా

# "కాంతితో క్రాంతి"

### - భారీగా పాల్గొన్న టీడీపీ శ్రేణులు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా శనివారం రాత్రి కాంతితో క్రాంతి కార్యక్రమానికి టీడీపీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, అభిమానులు, మద్దతుదారులు భారీగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల వరకు ఐదు నిమిషాల పాటు ఇళ్లలోని లైట్లు ఆఫ్ చేశారు. అనంతరం ఇంటి బయటకు వచ్చి దీపాలు, కొవ్వొత్తులు తెలిగించి చంద్రబాబుకు మద్దతు ప్రకటించారు. అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు, అభిమానులు దీపాలు, కొవ్వొత్తులు వెలిగించి ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధంగా పాల్గొన్నారు. ఇళ్ల బయట, వాకిళ్లు, వీధుల్లో దీపాలు వెలిగించారు. అలాగే రోడ్లపై ఉన్నవారు వాహనాల లైట్లు బ్లింగ్ చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ఉదయం ఢిల్లీ వెళ్లిన నారా లోకేష్ హస్తినలోనే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ నేతలతో కలిసి కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించారు. లైట్లు ఆపి, కొవ్వొత్తులు వెలిగించి వైసీపీ సర్కార్ తీరుపై నిరసన తెలిపారు. సేవ్ ఏపీ సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు

6లో ▶

## ఇజ్రాయెల్‌కు అండ

- ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధంపై స్పందించిన మోదీ
- ప్రస్తుత పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌కు అండగా ఉంటామని వెల్లడి
- హమాస్ మిలిటెంట్ల దాడులతో ప్రధాని మోదీ ప్రకటన



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు చేస్తున్న దాడులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ దాడులతో ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంపై ట్విటర్ వేదికగా ఈ దాడులను ప్రధాని మోదీ ఖండించారు. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడులకు దిగడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఇజ్రాయెల్‌కు భారత్ సంఘీభావంగా నిలుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. హమాస్ మిలిటెంట్ల చేస్తున్న భీకర దాడుల వార్తలు విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు ప్రధాని మోదీ చెప్పారు. ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే ఇజ్రాయెల్‌లో ఉన్న అమాయక పౌరుల పరిస్థితిపై తీవ్ర ఆందోళన చెందినట్లు తెలిపారు. బాధితులు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో ఉన్న

6లో ▶

## రేవంత్ రెడ్డి కాదు

# 'రేటెంత రెడ్డి'

- రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన కేటీఆర్
- ఆనాడు ఓటుకు నోటు, నేడు సీటుకో రేటు అంటూ విమర్శలు
- కాంగ్రెస్ పార్టీలో పైసలు ఎక్కువ ఉన్నవాళ్లకే టికెట్లు ఇస్తున్నారన్న కేటీఆర్
- ఎన్నికలు ముగిసిన మరునాడే రేవంత్ బీజేపీలో చేరతాడంటూ వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డిపై మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. ఏం జరుగుతోంది రాష్ట్రంలో ఆనాడేమో ఓటుకు నోటు నేడు సీటుకో రేటు అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. మీరు చూస్తున్నారు కాంగ్రెస్ పార్టీలో చాలా లొల్లి జరిగింది పైసలు ఎక్కువ ఉన్నవాళ్లకే టికెట్లు ఇస్తున్నారు అని కేటీఆర్ ఆరోపించారు. టికెట్లు అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ నేతలే అంటున్నారు జరుగుతున్న పరిణామాలతో మొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నిన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

6లో ▶

## బీజేపీని అయోమయానికి గురి చేస్తున్నారా.?

### - తాను గందరగోళ పడుతున్నారా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జనసేన అధినేత పవన్ కల్యాణ్ బీజేపీ విషయంలో చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా గందరగోళానికి దారి తీస్తున్నాయి. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చి మరీ టీడీపీకి మద్దతు ఇచ్చానని ఆయన ప్రకటించడంతో జాతీయ మీడియా కూడా ఎన్డీఏ నుంచి మరో పార్టీ బయటకు వెళ్లిపోయిందని ప్రచారం చేసింది. అయిత్తే పవన్ కల్యాణ్ తర్వాతి రోజే ఖండించారు. తాను ఎన్డీఏలోనే ఉన్నానని.. తాను బయటకు వెళ్తే అందరికీ చెబుతానన్నారు. బీజేపీ తమతో కలిసి వస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. బీజేపీతో కలిసే ఉన్నానని అంతిమంగా ఆయన చెబుతున్నారు.

6లో ▶

## విలీనానికి బ్రేక్, సింగిల్‌గానే పోటీ.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనానికి బ్రేకులు పడినట్లు తెలుస్తోంది. ఇదిగో విలీనం, అదిగో హడావుడి చేసినప్పటికీ, ఇప్పుడీ అంశంపై అటు వైఎస్సార్టీపీ నేతలు, ఇటు కాంగ్రెస్ నేతలు ఎవరు స్పందించడం లేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి సంకేతాలు లేకపోవడంతో ఒంటరిగా బరిలోకి దిగాలని షర్మిల నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

#### 119 సీట్లలో ఒంటరిగానే బరిలోకి

అటు 119 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ ముమ్మర కసరత్తు చేస్తోంది. దీంతో హస్తం పార్టీలో షర్మిల పార్టీ విలీనం లేనట్లేనని ప్రచారం జోరందుకుంది. విలీనంపై కాంగ్రెస్ అధిష్టానం అనుమతి కోసం వేచి చూసిన షర్మిల, ఆ పార్టీ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. విలీనం లేకపోతే తెలంగాణలోని 119 స్థానాల్లో ఒంటరిగానే బరిలోకి దిగుతామని షర్మిల గతంలోనే స్పష్టం చేశారు. ఈ నెల 9వ తేదీ నుంచి అన్ని నియోజవర్గాల్లోని ఆశావాహుల నుంచి వైఎస్సార్‌టీపీ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన విధివిధానాల రూపకల్పనలో వైఎస్సార్‌టీపీ వర్గాలు బిజీగా ఉన్నాయి.

#### షర్మిల రాకను వ్యతిరేకిస్తున్న సీనియర్లు

షర్మిల రాకను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. షర్మిల పార్టీలో చేరితే ఏపీ రాజకీయాల్లో ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ భావించింది. అయితే ఏపీకి వెళ్లేందుకు ఆమె నిరాకరించారు. తెలంగాణ నుంచే రాజకీయాలు చేసేందుకు షర్మిల ఆసక్తిగా చూపించారు. పలు అంశాల్లో షర్మిల, కాంగ్రెస్ అధిష్టానం మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పార్టీ విలీనానికి బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. పార్టీ విలీనానికి సెప్టెంబర్ 30 వరకు కాంగ్రెస్‌కు షర్మిలకు డెడ్‌లైన్ విధించినా, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. హస్తం పార్టీ పట్టించుకోకపోవడంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే వెళ్లాలని షర్మిల

6లో ▶

# మంథనిలో అవినీతి రాజ్యమేలుతుంది

**బీజేపీ పార్టీ లో భారీగా చేరిన బట్టుపల్లి గ్రామస్తులు**

**చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథని మండలం బట్టు పల్లి గ్రామానికి చెందిన 100 మంది గ్రామస్తులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బిజెపిలో చేరారు. మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో బిజెపిలో చేరినట్టు వారు ప్రకటించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథని ప్రాంత ప్రజలు అవినీతి అక్రమాలతో ప్రజలు విసుగు చెందారని ఆయన తెలిపారు. మంథని ప్రాంత ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రోజు రోజుకు పెద్ద ఎత్తున మహిళలు బీజేపీ పార్టీ లో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని, చట్ట సభలో 33% రిజర్వేషన్ తీసుకోవచ్చి మహిళ శక్తిని ప్రపంచనికి చాటి చెప్పేవిధంగా కృషి చేశారన్నారు. రుణాలు, గ్యాస్ సబ్సిడీ తో మహిళలను ఆర్థికంగా ఆదుకుంటున్నారని, మంథని ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిదులు అవినీతి సంపాదనే లక్ష్యంగా గృహ లక్ష్మి, దళిత బంధు లాంటి పథకాలు కేవలం అధికార పార్టీకి నాయకులు, ప్రజాప్రతినిధులకు కేటాయించి పేద ప్రజలను మోసగిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు అధికారం లో ఉన్నపుడు వచ్చిన ఇందిరమ్మా ఇళ్లలో తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, ముత్తారం మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్, సీనియర్ నాయకులు మేకల మల్లయ్య, చిన్న వేన సునీల్, కండేల సమ్మయ్య , కోరబోయిన మల్లికార్జున్, అమ్ము శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని లో వేడెక్కిన రాజకీయాలు



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గంలో గత కొద్ది రోజుల నుండి రాజకీయ సమీకరణాలు చాలా వేగంగా మారుతున్నాయి ముఖ్యంగా అధికార పార్టీ వైపు వివిధ పార్టీల నాయకులు పథకాల కాకర్షితులై చేరుతున్నారు ఈ చేరికలతో మంథనిలో రాజకీయం వేడెక్కింది మంథని బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గత కొద్ది రోజుల నుండి పాదయాత్ర పేరుతో ఎలక్షన్ల ప్రచారాన్ని ముందే ప్రారంభించినారు. ఈ పాదయాత్రలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ నుండి భారీగా చేరికలు జరిగాయి ఇవన్నీ జరుగుతున్నా మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సైలెంట్ గా ఉండడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది అంతేకాకుండా కాంగ్రెసును వీడి ఎంతోమంది సీనియర్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలోకి పోతున్న కూడా శ్రీధర్ బాబు ఇప్పటివరకు కూడా స్పందించకపోవడం అనుమానాలకు దారితీస్తుంది శ్రీధర్ బాబు అధికార పార్టీ నేతలకు గాలం వేస్తున్నట్టు సమాచారం మరొక బీజేపీ పార్టీ అభ్యర్థి సునీల్ రెడ్డి నియోజకవర్గంలో తిరుగుతూ కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నుండి కొంతమందిని పార్టీలోకి తీసుకొని బిజెపి పార్టీని బలోపేతం చేస్తున్నారు ఈ విధంగా ఈ ముగ్గురు కూడా రాజకీయ వేడిని రగిలిస్తున్నారు రానున్న రోజుల్లో ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తే ఇంకెంత వేడి ఉంటుందో అని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, రాజీవ్ గృహకల్ప, తారనగర్ వివిధ కాలనీలలో ఇంటింటికి సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తూ ప్రజా శ్రేయస్సే పరమావధిగా ప్రభుత్వం పాటుపడుతోందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్పష్టం చేశారు. వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై మొదటి విడత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు బతుకమ్మ పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆడపడుచులకు, అక్క, చెల్లెళ్లకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ పెన్షన్ ఆఫీసర్ శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డు మెంబర్స్ శ్రీకళ, కవిత గోపి, దీవెన, గోపాల్ యాదవ్, చంద్రకళ, భాగ్య లక్ష్మి, సుధారాణి, కుమారి, కళ్యాణి, రాములమ్మ, జయమ్మ, సుగుణ, మేరీ, హంసమ్మ, సుబ్బమ్మ, జ్యోతి, రాజేశ్వరి, రజిని, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సింగిల్ విండో చైర్మన్ ను పరామర్శించిన పుట్ట మధుకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) హైదరాబాద్ లోని సిటీ న్యూరో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కన్నాల మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్క రామస్వామిని శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను సంప్రదించారు. అలాగే రామస్వామికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారనగర్ మస్జీద్ రోడ్డు,రాజీవ్ గృహకల్ప సాయి బాబా టెంపుల్ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అనంతరం శిల్పావాలీ లో సుమారుగా రూ. 1 కోటి 8 లక్షల వ్యయంతో సీవరేజ్ వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతి కాలనీ అభివృద్దే తమ ధ్యేయం అని బిఆర్ఎస్ హయాంలో ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ రాజశేఖర్, డిజిఎం శరత్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ విక్రమ్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు హబీబ్ భాయ్, వార్డ్ మెంబెర్స్ శ్రీకళ, కవిత గోపి, రామ చారీ, సయ్యద్ మీర్ అలీ, కటిక రాంచందర్, గోవింద్ చారీ, గోపాల్ యాదవ్, గడ్డం రవి యాదవ్, రాజీవ్ గృహకల్ప, పాపిరెడ్డి కాలనీ, శిల్పా వ్యాలీ సంబంధిత సీనియర్ నాయకులు, బూత్ కమిటి మెంబెర్స్, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ లో చంద్రబాబుకు మద్దతుగా

# సంతకాల సేకరణ



ఓయూ (ప్రశ్న న్యూస్) టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు మద్దతుగా శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో అయన అభిమాన సంఘం నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబు నాయుడు రిమాండ్ ను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు తలారి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గోవింద్ నరేష్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ రవి హాజరై మాట్లాడారు.

అవినీతిపరుడైన జగన్మోహన్ రెడ్డి నిజాయితీగల మాజీ సీఎం చంద్రబాబు పై అవినీతి ఆరోపణల పేరుతో కక్షపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబుపై వస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజల నమ్మరని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి బాటిల్ వేసిన వ్యక్తి చంద్రబాబు అని, ఆయనకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ వర్గాల ప్రజల మద్దతు ఉంటుందని చెప్పారు. హైదరాబాద్లోని అన్ని ఐటీ జోన్ ల తోపాటు, యూనివర్సిటీలలో చంద్రబాబుకు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టి రాష్ట్రపతికి పంపనట్లు తెలిపారు. కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు వినోద్ ,రవికిరణ్, మహేష్, అనిల్, మహేందర్, వెంకటేష్, ప్రేమ్ కుమార్ ,మధు, సతీష్, వెంకన్న ,స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ పాదయాత్రకు మద్దతుగా

# ఓయూ ఎంఎస్ఎఫ్ విద్యార్థులు



ఓయూ (ప్రశ్న న్యూస్) శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ చేస్తున్న పాదయాత్రకు ఎంఎస్ఎఫ్, ఓయూ విద్యార్థులు మద్దతు తెలిపారు. ఈ మేరకు శనివారం ఉస్మానియా యూనివర్సిటీ నుండి అలంపూర్ లో ప్రారంభమవుతున్న మందకృష్ణ పాదయాత్రకు బస్సులో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ హాజరై జెండా ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీలలో ఉన్న మాదిగ, ఉప కులాల ప్రజలకు విద్యా ,ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాల్లో సంపూర్ణ న్యాయం జరగాలనే సంకల్పంతో మంద కృష్ణ మాదిగ పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ మీద మాటలు చెప్తుందే తప్ప, పార్లమెంటులో బిల్లు పెట్టడం లేదని మండిపడ్డారు. గత తొమ్మిది ఏళ్లుగా తెలంగాణలో భర్తీ జరిగిన ఉద్యోగ నియామకాల్లో మాదిగ విద్యార్థులకు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణను తక్షణమే చేపట్టి మాదిగలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ చేస్తున్నా ఈ పాదయాత్రకు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ప్ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ,ఇనుముల నర్సయ్య మాదిగ, రామారపు శ్రీనివాస్ మాదిగ, బైరపోగు శివకుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు .

# శ్రీధర్ బాబు గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఎగ్లాస్పూర్ లో కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం**

**6 గ్యారంటీ పథకాలపై ప్రజల్లో అవగాహన**

**కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎన్ టియుసి జాతీయ కార్యదర్శి**

**పెరవేణి లింగయ్య యాదవ్**



మంథని (ప్రశ్న న్యూస్) మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి పెరవేణి లింగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయం అన్నారు. విజ్ఞుడు విద్యావంతుడు మృదు స్వభావం కలిగిన శ్రీధర్ బాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. శ్రీధర్ బాబును గెలిపించుకుంటేనే మంథని నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎగ్లాస్పూర్ గ్రామంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి మంచి మెజార్టీ శ్రీధర్ బాబుకు ఇవ్వాలని ఆయన కోరారు. ఎగ్లాస్పూర్ గ్రామంలోని అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలలో పాదయాత్ర ద్వారా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, పార్టీ మంథని మండల ఉపాధ్యక్షుడు ఆర్ల నారాయణ, మాజీ ఉప సర్పంచ్ పేర వేణి రాజేష్ యాదవ్, వార్డు సభ్యురాలు బూడిద సారమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాధారపు నితీష్, మంథని లింగయ్య, బూడిద లింగమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్ కే సాధ్యం

**-పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) అభివృద్ధి,సంక్షేమానికి ఏక కాలంలో కృషి చేస్తున్న ఏకైక సర్కార్ తెలంగాణ ప్రభుత్వమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్, అమన్ కాలనీ, ఎం ఏ నగర్, లక్ష్మీ నగర్,టేకు నర్సింహ నగర్ , ప్రశాంత్ నగర్, కేకే ఎనక్లేవ్ కాలనీలో రూ.1 కోటి 96 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్, మంచినీటి పైప్ లైన్,మ్యాన్ హోల్స్ పునరుద్ధరణ నిర్మాణ పనులకు, జలమండలి అధికారులు,మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు,మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు.అత్యవసరం ఉన్న చోట,నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గాగుర్తించి పనులు పూర్తి చేస్తామన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన మంజీర నీరు అందించడమే ధ్యేయంగా ప్రతి కాలనీ కి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు అందిస్తున్నమని, ఏ చిన్న సమస్యనైనా మా దృష్టికి తెస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దుతమని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యతలో పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం రాజశేఖర్, డిజీఎం నాగప్రియ,మేనేజర్లు సాయిచరిత,మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- గడప గడపకు రఘన్న కార్యక్రమంలో ఆరు సంక్షేమ పథకాల ప్రచారం**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు.శనివారం మీరు అనుకుంటే ఏదైనా సాధ్యమని, ఎందరికో అధికారం ఇచ్చారని మరెందరిదో అధికారానికి దూరం చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలనీ వారి ఆశీస్సులు ఉంటే ఏదైనా సాధ్యమేనని రఘునాథ్ యాదవ్ అన్నారు.శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మీ సేవా రోడ్డు, చిరంజీవి నగర్,టీఎన్ నగర్ కాలనీలల్లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రచారం చేశారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో ఇటీవల భారీగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో వచ్చి చేరుతున్నారని తెలిపారు.కచ్చితంగా రానున్న ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రాష్ట్రంలో అధికారంలోకి రాయవడం ఖాయమన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొంది ఆ తర్వాత ముఖం చాటేసిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను, నాయకులను నియోజకవర్గం, డివిజన్,బస్తీ,కాలనీ లల్లోకి రాకుండా అడ్డుకోవాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటూ తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,బస్తీ,కాలనీ వాసులు,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ డివిజన్ బీజేవైఎం కమిటీ నియామకం



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాదాపూర్ డివిజన్ బీజేవైఎం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.మాదాపూర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు ఎర్రగుడ్ల శివ యాదవ్ అధ్యక్షతన కానమేట్ లో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ నియామక పత్రాలు ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు టివి మధన చారి, రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్, మాదాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ గారు, రంగారెడ్డి జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి,యాదన్న, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు సారే బతుకమ్మ చీర

**- బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ శ్రీనివాసరావు**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచులకు అందించే కానుక బతుకమ్మ చీర అని హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ లో లబ్ధిదారులకు బతుకమ్మ చీరలను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పర్వదినం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలోని పాలకులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నిర్లక్ష్యానికి గురి చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ లు తెలంగాణ ఆడపడుచులు ఎవరు కూడా నిరుత్సాహపడకుండా అందరూ కొట్టబట్టలు ధరించాలని ఉద్దేశంతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ముఖ్యంగా బతుకమ్మ పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటారని అందుకే తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మను గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,కాలనీ వాసులు నక్క శ్రీనివాస్, వెంకటయ్య యాదవ్, సత్యనారాయణ,నక్క సురేష్, మహేందర్ రెడ్డి,మహిళ నాయకులు విమల, స్వప్న,దుర్గ,సంధ్య,సుధా,లక్ష్మీ, లావణ్య,కమ్యూనిటీ ఆర్గనైజర్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎండూరి భూమయ్య గుప్తా జయంతి వేడుకలు





హైదరాబాద్(ప్రశ్న న్యూస్) స్వర్గీయ ఎండూరి భూమయ్య గుప్తా జయంతి వేడుకలను ఎండూరి కుటుంబ సభ్యులు నిజాం సాగర్ చౌరస్తాలోని కామారెడ్డిలోని ఘనంగా నిర్వహించారు. తమ స్టోర్ ఎండూరి భూమయ్య సైకిల్ డీలర్స్ దగ్గర పేదలకు అన్నదానం నిర్వహించారు.ఎండ్యూరిస్ సైకిల్ హౌస్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సిబ్బందికి ఎన్నికల విధులు వివరించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) ఎన్నికల కమీషన్ నిబంధనలను శిక్షణ కార్యక్రమంలో ఆయా అధికారులకు, సిబ్బందికి వివరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎన్నికల కమీషన్ ఆయా జిల్లా ఎన్నికల అధికారులకు ఇటీవల సమావేశం నిర్వహించి సమీక్షించడం జరిగిందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, నియమావళిని ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాలలో వివరించిన అంశాలను నియోజకవర్గాలలో జరిగే శిక్షణ తరగతులలో ఆయా టీం లకు పూర్తి వివరాలతో వివరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించే విధంగా ఎన్నికల యంత్రాంగాన్ని సమాయాత్తం చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను వివరిస్తామని తెలిపారు. శిక్షణ తరగతుల సమయంలో అందించిన రూల్స్, ఇతర అంశాలకు సంబంధించిన పుస్తకాలను అందించడం జరుగుతుందని, వాటిని తప్పనిసరిగా పఠనం చేసి సిద్దంగా ఉండాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అసెంబ్లి నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టును ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**అసాంఘిక కార్యకలాపాల నివారణకే సరిహద్దులో పకడ్బందీ చర్యలు**

**సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ.**

**రాయపట్నం వద్ద నూతనంగా నిర్మించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ పోలీస్ బార్డర్ చెక్పోస్ట్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా నుండి మూడు జిల్లాలకు అనుసంధానంగా ఉండే ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం కూడలి వద్ద నూతనంగా నిర్మించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ పోలీస్ బోర్డర్ చెక్ పోస్ట్, కమాండ్ కంట్రోల్ ను శనివారం జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల సందర్భంగా జిల్లాలోని చుట్టూ ఉన్న అన్ని బార్డర్ల నందు చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు నూతనంగా నిర్మించిన రాయపట్నం చెక్ పోస్ట్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. రాత్రి పగలు ఇతర జిల్లాల నుండి వచ్చే ,వెళ్లే వాహనాలు క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఇ%శీ%దుకోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. డబ్బు మద్యం రవాణా జరగకుండా నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ యొక్క చెక్ పోస్ట్ కరీంనగర్ జగిత్యాల మంచిర్యాల మూడు జిల్లాలకు సరిహద్దు కావడంతో ఈ ప్రాంతం నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉంటుందని గతంలో ఇక్కడ తాత్కాలికంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి తనిఖీ లు నిర్వహించేవారు అయితే రానున్న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రెండు ప్రత్యేక గదులతో మరొక సపోర్ట్ రూమ్ నిర్మించడం జరిగిందని ఇందులో సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని వచ్చి పోయే వాహనాలను, అనుమానితులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు సుమారు మూడు లక్షల వ్యయంతో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయడం జరిగిందని కావున ఈ ప్రాంతంలో జరిగే ప్రతి సంఘటన కమాండ్ కంట్రోల్ ద్వారా చూడవచ్చన్నారు. ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని అదుపులో ఉంచేందుకు రోడ్డు మధ్యలో భారీ ఎత్తున బారికెట్లను ఏర్పాటు చేశామన్నారు. ఎలక్షన్ ల సమయం లో ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అన్ని రకాల ఏర్పట్లు చేస్తుంది అన్నారు. ప్రజలు, యువత ఎలక్షన్ సమయం లో ఎలాంటి గొడవలకు పోకుండా పోలీసువారికి సహకరించాలని సూచించారు.ఈ చెక్ పోస్ట్ కు సహకరించిన స్థానిక ప్రజలకు ,దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎస్పీ గారు పోలీస్ చెక్ పోస్టు ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట స్వామి సి.ఐ రమణమూర్తి, ఎస్సైలు దత్తాత్రి, నరేశ్ , సందీప్, రామక్రిష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జవహర్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా రెండోసారి పాము బుచ్చయ్య నేత ఎన్నిక

**- మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రకటించిన నూతన కమిటీ**



జవహర్ నగర్(ప్రశ్న న్యూస్) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా బుచ్చయ్య రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మార్కెట్ వీధిలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి ప్రతినిధులు, పెద్దల సమక్షంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా రేగోటి సురేష్, ప్రధాన కార్యదర్శిగా రేగొండ ముకుందం, ఉపాధ్యక్షులుగా సుంచు సిద్ధిరాములు, రంగుల సతీష్, పాము భాస్కర్, కుందారపు నర్సింలు, కోశాధికారిగా యెల్ల శివరాములు, సహాయ కోశాధికారులుగా కందగట్ల శ్రీనివాస్, కౌకుంట్ల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా మార్కండేయ, సహాయ కార్యదర్సులుగా కోమాకుల రాజు, వీరబత్తిని నర్సింహులు, బొమ్మ రమేష్, చిరుమళ్ళ నరసింహులు, కోమటి శాలి కృష్ణ, ఆర్గనైజర్ ఇప్పలపల్లి కమలాకర్, ఆర్గనైజర్ సెక్రటరీస్గా గంగుల సత్యనారాయణ, కుకుడాల తుకారాం, సీత ఉదయ్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా దోమ నరేందర్,వైట్ల రవి, కుందారపు బాలనారాయణఅర్సనపల్లి గణేష్, ముత్యాల నరసింహారావు, కుకుడాల రంగయ్య, తాటి శ్రీనివాసులు, దూస సంజీవ, సామిలేటి గంగాధర్, చింతకింది ఎల్లయ్య, సకినాల రాజు, రాపోల్ అశోక్, అర్సనపల్లి శ్రీనివాస్, చింతకింది శివ, ఎక్కాలదేవి రమేష్, వారాల శ్రీనివాస్ తో పాటు మరి కొంతమందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ శాంతియుత సమ్మె



జగిత్యాల(ప్రశ్న న్యూస్) తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్ట్ మేనేజర్ (ఈ పంచాయతీ),ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అందరు శాంతియుత సమ్మె నిర్వహించారు. 9 వ రోజు, రాయికల్, కొడిమ్యాల్, జగిత్యాల రూరల్, ధర్మపురి, గొల్లపల్లి కార్యదర్శులు, జగిత్యాల రూరల్ సర్పంచులు సంఘీభావం తెలిపారు.అందులో భాగంగా జగిత్యాల జిల్లాలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, ఈ - పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మొత్తం సిబ్బంది సమ్మెలో కార్యాచరణ భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి సమ్మెకు కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శి గాలిపెల్లి సాంబశివ , జిల్లా అధ్యక్షుడు గొట్టే రమేష్, పల్లికొండ సంతోష్ కుమార్, నర్సింగోజు వెంకట రమణ, నాగమణి, శ్రీధర్, ప్రశాంత్, ఈ - పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# సింహాగిరిపై స్వల్ప ఉద్రిక్తత

**విశాఖపట్నం** విశాఖ సింహగిరిపై టిడిపి నాయకులు హల్ చల్ చేశారు.చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో నిరసనలు,దేవాలయాల సందర్శన పూజలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో మాజీ మంత్రి బండారు తన అనుచరులతో కలసి దర్శనం కోసం వచ్చారు.అయితే సింహగిరిపై రాజకీయ మీడియా సమావేశాలు నిర్వహించకూడదని పోలీసులు ఆంక్షలు పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.దీంతో సింహగిరిపై స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## మంథనిలో బీఎస్పీ జెండా ఎగరవేస్తాం

**బిఎస్పి మంథని నియోజక వర్గ ఇన్చార్జ్ అట్టెం రమేష్ ముదిరాజ్**

**వ్యక్తి గత గన్ మెన్ కి క్షమాపణలు చెప్పాలి**

**లేకుంటే ప్రతిరోజు గన్ మెన్ మద్దతు గా నిరసనలు**

**బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి అట్టె%శీ% రమేష్ ముదిరాజ్**



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తాము బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగరవేస్తామని మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ అట్టెం రమేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలపై ప్రజలు విరక్తి చెంది ఉన్నారని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బహుజన జెండా ఎగురుతుందని ఆయన అన్నారు రాష్ట్ర హెూంమంత్రి ఆయన వ్యక్తిగత గన్ మెన్ పై చేయి చేసుకోవడం చాలా బాధాకరమని అలాంటి మంత్రులను రాష్ట్ర కేబినెట్ నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు .రాజకీయ నాయకులకు ఎల్లవేలలా భద్రతను కల్పించి కాపాడే పోలీసులను కొట్టడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యుడు దేవునూరి సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని వ్యక్తిగత గన్ మెన్ పై చేయి చేసుకున్న రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత,జిల్లా ప్రధాన కార్యదర్శి యిరీకిల్ల రాజ నర్సయ్య కార్మిక విభాగం రాష్ట్ర కోకన్వీనర్ పేగా నరేష్ జిల్లా కోశాధికారి కందుగుల రాజన్న మంథనియోగవర్గ అధ్యక్షుడు రామిళ్ళ రాకేష్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తిరుపతి,జిల్లా కార్య వర్గ సభ్యులు ధర్మా రాజు, కమాన్పూర్ మండల వైస్ ప్రెసిడెంట్ మామిడి అనిల్ మల్హార్ మండల అధ్యక్షుడు రాజకుమార్ రామగుండం బిఎస్పి నాయకుడు జనగ మల్లేశులు పాల్గొన్నారు

# చేప పిల్లల పంపిణీ

**100 శాతం సబ్సిడీపై 1.30 లక్షల చేపపిల్లల విడుదల**

**ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన భౌరంపేట్ బిఆర్ఎస్ నాయకులు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, భౌరంపేట్ చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 100 శాతం సబ్సిడీపై 1.30 లక్షల చేపపిల్లలను విడుదల చేసే కార్యక్రమాన్ని శనివారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి ప్రారంభించి చెరువులో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తులను కాపాడేందుకు సీఎం కేసీఆర్ సబ్సిడీపై అనేక పథకాలను అమలు చేస్తున్నారని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మత్స్యకారులకు రాయితీపై వాహనాలు, వలలు, తెప్పలు ఇలా అనేక సామాగ్రిని సబ్సిడీపై అందజేశారన్నారు. చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు వరం అని, రాబోయే రోజుల్లో ఈ చేప పిల్లలు పెరిగి మత్స్యకారులకు ఎంతో ఉపాధి కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి బి.పూర్ణిమ, జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మన్నె రాజు, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, భౌరంపేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె బాలరాజ్, భాగయ్య, భిక్షపతి, చింత మల్లేష్, గణేష్, మన్నె శేఖర్, చింత వెంకట్, భూపాల్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న డెంగ్యూ జ్వరాలు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మెదక్** మెదక్ జిల్లా రామాయంపేట మండలంతో విజృంభిస్తున్న విష జ్వరాలు ఉమ్మడి మండలాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజు 300 నుండి 400 మంది రోగులు డెంగ్యూ మలేరియా జ్వరాలతో బాధపడుతూ చికిత్స కోసం వస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ మణికంఠ తెలిపారు.వారు మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా జ్వరాల కేసులుపెరుగుతున్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు దోమల భారీ నుండి అప్రమతంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# ఆఫీసర్లుగా నర్సింగ్ సిబ్బంది

## హర్షం ప్రకటించిన తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్



హిమాయత్ నగర్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే నర్సింగ్ సిబ్బంది హోదా పెంచి వారికి మరింత గౌరవాన్ని కల్పించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎచ్-1725) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షం వెల్లబుచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులలో అస్తమానం రోగులకు వైద్య సేవలందించడంలో నిమగ్నమై ఉద్యోగ భాధ్యతలను నిర్వర్తిస్తున్న నర్సింగ్ సిబ్బంది క్యాడర్ల పేర్లను మార్చుతు ఆఫీసర్లు గా నిర్ణయించడంతో రోగులకు వారిచ్చే సేవలకు గొప్ప గౌరవం దక్కిందని, అలాగే గతంలో ఈ విషయంపై తమ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నుండి ప్రభుత్వానికి ఎన్నో పర్యాయాలు విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి దీనిపై నిర్ణయం తీసుకోవడం ఒక గొప్ప విజయంమని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే స్టాఫ్ నర్సులను నర్సింగ్ ఆఫీసర్ గా, హెడ్ నర్సును సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 ను డిప్యూటి నర్సింగ్ సూపరింటెండెంట్ గాను, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ గా మార్పులు చేసి ఆయా క్యాడర్లలో పనిచేస్తున్న సిబ్బందికి గౌరవ ప్రదమైన హోదాలను కల్పించడం గొప్ప విషయమని సంతోషం వ్యక్తం చేస్తు, ఆయా క్యాడర్లలో పనిచేసే సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ వేణుకుమార్, ప్రధాన కార్యదర్శి ఇందిరా శ్రీలక్ష్మి, కోశాధికారి శాంత్ కుమార్, ఉపాధ్యక్షులు యం ఎస్. రాజు, హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధువు పథకం ఓ ఘరానా మోసం

## మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు ఎంతమందికి ఇస్తున్నారు. ఏ నలుగురికో ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాము అనుకున్నారు. కానీ దళితులు వదిలిపెట్టరు. రైతు రుణమాఫీ అని ప్రకటించారు ఎంతమందికి ఇస్తున్నారు. లెక్కలేని విధంగా ఉంది కొందరికి రుణమాఫీ వస్తుంది కొందరికి వస్తలేదు, రుణమాఫీ రానివారు బాధతో కట్టలేక డబ్బులు కొరకు బ్యాంకు మేనేజర్ల వద్దకు వెళ్తే రైతు బ్యాంకు అకౌంట్లో డబ్బులు బ్లాక్ చేసి పెడుతున్నారు. కెసిఆర్ ఇచ్చే రైతుబంధు స్కీమ్ లో మేము ఆ పైసలు తీసుకొని రైతులు పంటల కోసం సిద్ధమవుతుండేవారు ఇప్పుడు బ్యాంక్ అకౌంట్ లాక్ ఉండడం వల్ల ఇటు ప్రైవేటు బాకీలు పుట్టక బ్యాంకు వాళ్లు లాక్ ఓపెన్ చేయక కెసిఆర్ మీద వ్యతిరేకత వచ్చేసింది. నిన్న శుక్ర వారం రోజు నా ధర్పల్లి మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన ఆగ మేఘాల మీద చేశారు ఇలా చేస్తే ఓట్లు పడతాయని అనుకుంటున్నారు కాని ప్రజలు ఓటర్లు అంతగా పిచ్చివాళ్లేం కాదు నువ్వు శిలాఫలకం వేసి రెండు రోజుల్లో నీ ప్రభుత్వం పడిపోతుంది అప్పుడు దాన్ని ఎవరు పూర్తి చేయాలి. ఈ బీఆర్ఎస్ పార్టీ నక్క వినయాలు చేస్తూ ప్రజల్ని, రైతుల్ని, యువతను పెడదోవ పట్టిస్తున్నారు. ఆంధ్రలో చంద్రబాబు ఎలాగైతే కేసులో ఇరుక్కున్నాడో కేసీఆర్ కూడా అలాంటి కేసులో ఇరుకుంటాడు. అసలు కెసిఆర్ ఉన్నాడా లేడా ఉంటే కనిపించడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, చెలిమెల నరసయ్య, రామడుగు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త కొండ ఆనంద్, శ్రీధర్ గౌడ్, అబ్దుల్ హమీద్ జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కీచక టీచర్‌పై చర్యలు లేవు

## - అందోళన బాటలు బాధితులు

**కాకినాడ** ఉన్మాదుల రూపంలో కొంత మంది ఉపాధ్యాయులు ప్రవర్తిస్తున్నారు. తాజాగా పిఠాపురం ఆదిత్య స్కూల్లో కిరాచకపు సోషల్ టీచర్ దుర్గారావు ఆకృత్యాలు బయటపడిన విషయం తెలిసిందే. తీగ లాగితే డొంకంతా కదిలినట్లుగా ఇప్పటివరకు ఆదిత్య విద్యాసంస్థలలో ఇబ్బందులను ఎదుర్కొంటున్న బాధిత విద్యార్థినిలు ఒక్కరొక్కరిగా బయటకు వస్తున్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా స్కూల్ యాజమాన్యం రెండు రోజులుగా కాలయాపన చేస్తూ సమయాన్ని వృధా చేసినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కథంతా ఖాకీల కంట్రోల్ లోనే.... అయినా సరే పోలీసులు నోరు మెదపలదని వారంటున్నారు. శుక్రవారం కాకినాడ డిఎస్పి మురళీకృష్ణారెడ్డి సమక్షంలో విచారణ కొనసాగింది. విచారణ సమయంలో మీడియా వారిని అనుమతించలేదు. విచారణ అనంతరం మీడియాకు వాయిస్ ఇవ్వకుండా ముఖం చాటేసారు. ఇదే ఉపాధ్యాయుడు గతంలో కూడా పలువురి విద్యార్థినిలపై వేధింపులకు పాల్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం పిఠాపురం ఆదిత్య స్కూలో ఐసీడీఎస్ అధికారులు విచారణ చేసారు. ఈ కిరాచకపు ఉపాధ్యాయునికి సహకరించిన ప్రిన్సిపాల్ తో పాటుగా మరొక ఇద్దరిని తక్షణమే విధుల నుండి తొలగించాలని బాధితుల డిమాండ్ చేస్తున్నారు. నిన్నటి నుండి స్కూల్ గేటు ఎదుట టెంట్ వేసి విద్యార్థిని తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళనకు దిగారు. ..

# ఎల్బీ నగర్‌లో పలు అభివృద్ధి పనులు

## - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**రంగారెడ్డి** ఎల్బీనగర్ నియోజకవర్గం లో మాన్సూరబాద్ డివిజన్ ఈస్ట్ కాలనీల ఆత్మీయ సమ్మేళనం ఎస్వీ కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ యంఎల్ఏ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. పలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం లో 974 కాలనీ లు ఉన్నాయి..365 రోజులు అన్ని కాలనీ లకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. ఎన్నో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు వేశాము..కోత్తగా 4 కోట్లు రూపాయాలతో ట్రాంక్ ల్యాన్ ఎర్పాటు చేశామని అన్నారు.??45 రోజులలో అన్ని కాలనీల్లో డ్రైనేజీ లు మరియు మంచి నిరు సమస్యతో పాటు వర్షం నీరు ఎక్కడ కూడా నిలవకుండా ఎర్పాటు చేశాం. రాష్ట్రంలో ఏ నియోజకవర్గం కూడా పెద్ద నియోజకవర్గం లెదు. మన ఎల్బీనగర్ నియోజకవర్గం ఉంది. రాబోయే కాలంలో అన్ని కాలనీల్లో అన్ని వసతులు పరిష్కారం చేస్తామని అయన అన్నారు. ఎల్బీనగర్ ను ఎవరు గుర్తు పట్టకుండా అబివృద్ధి పనులు చేశాం. నాగోల్ లోని మురుగు నీళ్ళు శుద్ధి చేస్తామని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుమార్ 3000 కోట్లు తో అభివృద్ధి చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో ఏ అభివృద్ధి పనులు చేయాలని ప్రణాలిక చేశామని అన్నారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ నాయకుల ధర్నా

## -ఎన్.ఎం.సీ పూర్తిగా అవినీతి పాలనలో కూరుకుపోయింది

## కమిషనర్ ఛాంబర్‌కు వినతిపత్రాలు కట్టి బిజేపీ నిరసన



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పూర్తిగా అవినీతి పాలనలో నడుస్తుందని, ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కుల కబ్జాలు, అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయని, వాటిని అరికట్టాల్సిన సంబంధిత విభాగాల అధికారులు మాత్రం అవినీతిలో కూరుకుపోయి చోద్యం చూస్తున్నారని ఆరోపిస్తూ శనివారం బీజేపీ నాయకులు ఎన్.ఎం.సీ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యలను విన్నవించాలనుకున్నా కమిషనర్ రాకపోవడంతో ఫలితం లేకపోయింది. దీంతో ఎన్.ఎం.సీలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను కమిషనర్ ఛాంబర్‌కు కట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రభుత్వ భూముల్లో కబ్జాలను కట్టడి చేయలేకపోవడమే కాకుండా కనీసం పౌరులు ఇచ్చిన ఫిర్యాదుపై కూడా కమిషనర్ స్పందించడం లేదని, చర్యలు బదులు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని, కమిషనర్ స్థాయి ప్రభుత్వ అధికారి అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరించడమే ఏమాత్రం సరికాదని, తక్షణమే కమిషనర్‌ను మార్చాలని డిమాండ్ చేశారు.

ఎన్.ఎం.సీ 18 డివిజన్ నందనవనం కాలనీ ఇప్పటికే డ్రైనేజ్ (1ఫీట్)సమస్యతో బాధపడుతుండగా, మున్సిపల్ కమిషనర్ రోడ్డు కటింగ్ అనుమతితో ఎమరాల్డ్ హైట్స్ అనే అపార్ట్మెంట్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేయడమే కాకుండా కనీసం లేబర్ టాక్స్ కట్టకుండా అనుమతులు పొందడం విడ్డూరమని, పైగా నిర్మాణం కూడా పూర్తిగా లేదు కానీ హెచ్ఎండిఏ ఎన్.ఓ.సీ లేకుండా కాలనీ డ్రైనేజ్‌కి కలపడంపై పౌరులు అభ్యంతరం తెలిపినా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో శుక్రవారం కల్పడంపై తీవ్ర నిరసన తెలిపారన్నారు. ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకుండా వారికి వత్తాసు పలకడం నిబంధనలకు విరుద్ధం ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. 30వ డివిజన్, నిజాంపేట్ స్ప్రింగ్ వ్యాలీ కాలనీ లేఔట్లో లేని 7 ప్లాట్లకి, ఓపెన్ స్పేస్, తుర్కచెరువు బఫర్, గ్రీన్ బెల్ట్ లో ఏడు విల్లాలకి గతంలో అనుమతులు లేకుండా కూల్చివేసిన, కోర్టు ఉత్తర్వులు ఉన్న నిజాంపేట్ అధికార పార్టీ నాయకులు మేయర్ భర్త సహకారం, మున్సిపల్ కమిషనర్ /టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అదేవిధంగా 21వ డివిజన్ ఫ్రీడమ్ పార్క్ అని 75 సంవత్సరాల సందర్భంగా ఏర్పాటు చేసి రూ. 28 లక్షలు ఖర్చుపెట్టిన మళ్లీ ప్రైవేటు భూమి అని మున్సిపల్ అధికారులు ఏ విధంగా నిర్ధారించారని, కానీ పార్క్ ఆక్రమించుకుని ఫెన్సింగ్ వేసుకుంటుంటే మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నట్లేనని సతీష్ ఆరోపించారు. అదేవిధంగా 23 డివిజన్ సాయి కీర్తి లేఔట్ లో పార్కు స్థలం జీవో నెం. 59 కింద దరఖాస్తు చేసుకుని స్థలం కొట్టేయాలనే ప్రయత్నాలపై ఫిర్యాదు చేసి 15 రోజులైనా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు మాటల వరకి పరిమితమయ్యారన్నారు. నిజాంపేట్‌ను కబ్జాల కార్పొరేషన్‌గా తయారు చేశారని, ఇప్పటికైనా అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియెడల అధికారులని చాంబర్‌లో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు, పార్లమెంట్ కో-కన్వీనర్ డాక్టర్ రాజు, జిల్లా ఓబీసీ మోర్చా సభ్యులు కాశి, కార్పొరేషన్ సెక్రటరీ అజయ్ కుమార్ రెడ్డి, అరుణ్ రావు, అధికార ప్రతినిధి కౌశిక్ నాయుడు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవితా రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు అశోక్ నాయక్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు అశోక్, ఎల్ల స్వామి, నందనవనం కాలనీ రంగ రాజు, రమేష్, రఘు రెడ్డి, అజయకుమార్ రెడ్డి, ఏ.పీ. శర్మ, చారి, కృష్ణ రెడ్డి, సంతోష్ రెడ్డి, సురేష్, రాజ, స్ప్రింగ్ వ్యాలి కాలనీవాసులు నరేందర్ రెడ్డి, రాము, సాయి కీర్తి లేఅవుట్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో మూడవరోజు

# కొనసాగుతున్న ఐటీ సోదాలు

**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలో మూడవ రోజు శనివారం ఐటి అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. పలు చిట్ఫండ్స్, ఫైనాన్స్ సంస్థలపై ఈ సోదాలు జరుగుతున్నాయి. అమీర్పేట్, కూకట్పల్లి శంషాబాద్లో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. పూజ కృష్ణ ఎండీ కృష్ణ ప్రసాద్ ఇల్లు ఆఫీసులతో పాటు శంషాబాద్ రఘువీర్ ఇల్లు, ఇందు ఫార్చ్యూన్ సంస్థలపై సోదాలు జరుగుతున్నాయి. ఆదాయ పన్ను చెల్లించకుండా ఎగవేశారని.. పెట్టుబడులను రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టారనే ఆరోపణల్లో భాగంగా ఆయా సంస్థలపై ఐటీ అధికారులు తనిఖీలచే చేస్తున్నారు. ఇప్పటికే కీలకమైన డాక్యుమెంట్లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

# కానిస్టేబుల్లుగా ఎంపికైన యువకులకు సన్మానం

**కమాన్ పూర్** పాలకుర్తి మండలం కన్నాలకు చెందిన రమీజ్ తో పాటు మరో ముగ్గురు సివిల్ కానిస్టేబుల్ గా ఎన్నిక కాగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. కన్నాల మసీదు కమిటీ మరియు ఉప సర్పంచ్ పుట్ట రంజిత్ ఆధ్వర్యంలో రమీజ్ ను ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. కన్నాల జామియా మసీదు లో సివిల్ కానిస్టేబుల్ గా ఎన్నికైన డిష్ ఖదీర్ కుమారుడు రమీజ్ ను మసీదు కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఇమామే జామియా కట్టి పూల మాల వేసి శాలువాతో సన్మానించారు. స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో కష్టపడి చదివి నిరంతర కృషి తో లక్ష్యాన్ని సాధించి సివిల్ కానిస్టేబుల్ గా ఎన్నికైన రమీజ్ ను ముస్లిం సోదరులు ,గ్రామ ప్రజలు అభినందించారు. యువకులు రమీజ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగాలు సాధించాలని పలువురు కోరారు. కన్నాల ఉపసర్పంచ్ పుట్ట. రంజిత్ మరియు ఎంఏ జిమ్ ఓనర్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కన్నాల చెందిన నలుగురు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులను కన్నాల ఉపసర్పంచ్ పుట్ట. రంజిత్ సన్మానించారు ఉమ్మడి కన్నాలకు చెందిన కానిస్టేబుల్ కు సెలెక్ట్ అయిన నలుగురు యువకులను రెడ్డిరాజుల. నరేష్, రమీజ్,ఇస్లావత్. శ్యాంలాల్ ,ఇస్లావత్.శ్రావణ్, లను కన్నాల ఉప సర్పంచ్ పుట్ట. రంజిత్ మరియు అఫ్రోజ్ ఈ కార్యక్రమంలో ఉమ్మడి కన్నాల యువకులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఉంటాం....

## - కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షుడు సూర సమ్మయ్య

**కమాన్ పూర్** కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షుడు సూర సమ్మయ్య ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సమయం మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన డిమాండ్ల పైన యాజమాన్యం అవలంబిస్తున్న ధోరణి సరిగా లేదని అన్నారు. కేసారం కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులకు రావలసిన డిమాండ్లు కాంట్రాక్టు బేసిక్స్ రేట్స్ గురించి కార్మికులకు వివరించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల పనులు పూర్తయ్య వరకు ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధమే అని నాయకులు తేల్చి చెప్పారు. కాంట్రాక్టు కార్మికుల న్యాయంపారమైన డిమాండ్ నెరవేర్చి వరకు యజమాన్యంపై ఒత్తిడి తెచ్చి కార్మికులకు అండగా ఉంటామని సూర సమ్మయ్య మరియు కాల్వ ఆంజనేయులు తెలియజేశారు. ఈ ఆందోళనలో దాడి పోచమల్లు తిప్పని శ్రీనివాస్ కట్కూరి సురేష్ ముల్కల రాజేశం తలారి శంకర్ కత్తర్ల సతీష్ దేవి శ్రీనివాస్ రెడ పాక మల్లేశం కట్ల సంపత్ చిలగాని రాజేష్ కలవైన మల్లేశం దేవి శ్రీనివాస్ కలవైన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రెడ్డిని అడ్డుకున్న పోలీసులు

## - టీటీడీ కళ్యాణ మండపం దగ్గర ఉద్రిక్తత

**అదిలాబాద్** అదిలాబాద్ కాంగ్రెస్ నేత కంది శ్రీనివాస్ రెడ్డి తన ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న ప్రెషర్ కుక్కర్ల పంపిణీని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జోగు రామన్న మరోసారి అడ్డుకున్నారు. ప్రెజర్ కుక్కర్ల పంపిణీ వాహనాలను పోలీసులు సీజ్ చేసారు. జోగురామన్న డౌన్ డౌన్ అంటూ మహిళలు నినాదాలు చేసారు. వాహనాల ముందు బైఠాయించారు. జోగురామన్న, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కంది శ్రీనివాసరెడ్డికి వస్తున్న ఆదరణ తట్టుకోలేక జోగురామన్న కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో టిటిడి కల్యాణ మండపం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కంది శ్రీనివాసరెడ్డిపై వరుస కేసులు నమోదువుతున్నాయి. ఆదిలాబాద్ ప్రజల కోసం ఎన్నికేసులైనా భరిస్తానని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. కంది శ్రీనివాసరెడ్డిని అష్టదిగ్బంధనం చేయాలంటూ అధికారులపై జోగురామన్న ఒత్తిడి తెస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఓటమి భయంతో జోగురామన్న కుట్రలు చేస్తున్నారంటూ భగ్గుమంటున్నారు.

# అత్యధిక ముందస్తు జననాలు భారత్‌లోనే...

**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా 2020లో అత్యధిక ముందస్తు జననాలు (3.02 మిలియన్లు) భారత్‌లోనే సంభవించినట్టు లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. మొత్తం ముందస్తు జననాల్లో 20 శాతం భారత్‌లోనే జరిగాయని పేర్కొంది. ఆ తర్వాతి స్థానాల్లో పాకిస్థాన్, నైజీరియా, చైనా, ఇథియోపియా, బంగ్లాదేశ్, కాంగో, అమెరికా నిలిచాయి. ఈ 8 దేశాల్లోనే మొత్తం 50 శాతం జననాలు జరిగాయి. పేద, మధ్య ఆదాయ దేశాలతో పాటు గ్రీస్, అమెరికా వంటి సంపన్న దేశాల్లోనూ ముందస్తు జననాల రేటు 10 శాతం కంటే ఎక్కువగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా 13.4 మిలియన్ల శిశువులు నెలలు నిండకుండానే పుట్టారని అధ్యయనం అంచనా వేసింది.

# లారీని ఢీకొట్టిన పాల వ్యాను.. నలుగురికి తీవ్ర గాయాలు

**జంగారెడ్డిగూడెం** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం వేగవరం సమీపంలో అర్ధరాత్రి సమయంలో తల్లాడ ? దేవరపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళు న్న పాల వ్యాను ఎదురుగా వస్తున్న వ్యక్తిని తప్పించబోయి అదుపుతప్పి లారీని ఢీకొట్టింది. నల్గొండ జిల్లా నుండి కాకినాడ పోర్టుకు బియ్యం లోడుతో వెళ్తున్న లారీని కొయ్యలగూడెం నుండి అశ్వారావుపేట వైపు వెళ్తున్న పాల వ్యాన్ ఢీకొట్టిన ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులను 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారి పై కిలోమీటర్లు మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. జంగారెడ్డిగూడెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దీక్ష

**హైదరాబాద్** చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా సనత్ నగర్ డివిజన్ జక్కాలని గాంధీ విగ్రహం వద్ద కాలనీవాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు., నందమూరి రామకృష్ణ దీక్షకు మద్దతుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు ప్రజల అభివృద్ధి కోసం తెలుగు ప్రజల కష్టాలను తీర్చే నాయకుడు చంద్రబాబునాయుడు అని ఆయన అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. త్వరలోనే సైకో ప్రభుత్వం పోయి మళ్ళీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఒక వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నం టిడిపి నాయకులు అడ్డుకున్నారు.

# బైకుల దొంగ అరెస్టు

**గుంటూరు.** జిల్లాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసామని జిల్లా ఏఎస్పీ శ్రీనివాస రావు వెల్లడించారు. నిందితుడి నుంచి 24 బైక్ లు స్వాధీనం చేసుకున్నాం. నిందితుడు రాఘవయ్య గా గుర్తించి అరెస్ట్ చేశాం. నిందితుడు పాత బైక్ లకు చెందిన అరిగి పోయిన తాళాలతో చోరీ చేస్తున్నాడు. నిందితుడు ఆసుపత్రి, బస్టాండ్, హోటల్స్, ఇంటిముందు పార్కింగ్ చేసిన బైక్ లు చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైంది. గతంలో బైక్ లు చోరీ పాల్పడిన నిందితుల పై దృష్టి సారించాం. బైక్ చోరీ లకు పాల్పడిన వారిపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు.

# ఉచిత పథకాలతో అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెడుతున్న రాజకీయ పార్టీలు

**చొప్పదండి** రాష్ట్రంలో రాజకీయ వాతావరణం రోజు రోజుకు వేడెక్కుతోంది ప్రజల సంక్షేమం ముసుగులో రాజకీయ పార్టీల నాయకులు ఒక పార్టీ కంటే మరొక పార్టీ మేనిఫెస్టో రూపకల్పనలో ఉచితాల మాయాజాలంతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు రాబట్టడానికి రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారని పలువురి అభిప్రాయం. రాష్ట్రంలో దేశంలో ప్రజల మౌళిక సదుపాయాలు మరచి ఆయా పార్టీలు ఓట్లు రాబట్టడానికి ప్రజలను ఆకర్షించడానికి ఉచిత పథకాల మేనిఫెస్టోలు చూస్తుంటే పల్లె ప్రాంతాల్లో వీధులలో వేలం పాటలు అర్రాసు పాటలను మరిపిస్తున్నట్లు ఉందని పలువురు ముచ్చటించుకుంటున్నారు.కేవలం ఓట్లు దండుకొని పదవులు అధికారం పొందడానికి ఎన్నో ఎత్తుగడలను రాజకీయ నాయకుల వాగ్దానాలు కనిపిస్తాయి. రాష్ట్రం దేశం అప్పుల ఊబిలోకి వెళ్లి ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉచిత పథకాలు ఇచ్చి ఓ వైపు అధిక దరలు రోజు వారి జీవనవిధానానికి దిన దిన గండంగా గడుపుతున్న సామాన్య బలహీన వర్గాల ప్రజలకు తాత్కాలికంగా ఉపశమనం లభిస్తున్నప్పటికి వారి జీవితాలలో మార్పు రాకపోగా అష్టకష్టాలతో బతుకు బండి నడుపుతూ ఇబ్బంది పడుతున్నారు. ప్రజలకు కావాల్సింది ఉచిత పథకాలు కాదు వారి జీవన విధానంలో మార్పులు రావాలని కోరుతున్నారు. రాష్ట్రంలో ఓ వైపు నిరుద్యోగంతో 40 సంవత్సరాల వయస్సు వచ్చిన ఇంకా సెటిల్ కాని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.ప్రతి కుటుంబంలో ఉద్యోగం,ఉచిత విద్యా, ఉచిత మెరుగైన వైద్యం స్వయం ఉపాధి మార్గాలు, ప్రతి ఒక్కరూ సంపాదించే స్థాయిలో ఉండే పథకాలు రూపొందించి ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాడానికి కృషి చేసినప్పుడు తాత్కాలిక అట్రాక్షన్ ఉచిత పథకాలు ప్రజలకు అవసరం లేదు. అలాంటి దిశగా రాజకీయ పార్టీలు ఆలోచించకుండా ఒక పార్టీ కంటే మరొక పార్టీ మేనిఫెస్టో రకరకాల ఎత్తుగడలతో ప్రజలను ఆకర్షించడానికి నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలో లంచగొండి తనం, భూ కబ్జాలు,కల్తీ వ్యాపారాలు యదేచ్ఛగా జరుగుతున్న నియంత్రణ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.. రాజకీయ పార్టీలు మెలుకోని విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించే మేనిఫెస్టోలు తయారు చేసి ప్రజలకు ఆర్థికంగా ఎదగడానికి దోహదం చేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# అమెరికాలో విషాదం..

**న్యూజెర్సీ :** అగ్రరాజ్యం అమెరికా లో విషాదం చోటు చేసుకుంది. న్యూజెర్సీ రాష్ట్రంలో నివసిస్తున్న భారత సంతతికి చెందిన దంపతులు వారి ఇద్దరు పిల్లలు అనుమానాస్పద స్థితిలో మరణించారు. వారంతా ఇంట్లోనే శవాలై కనిపించారు. ఘటనపై న్యూజెర్సీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.భారత సంతతికి చెందిన తేజ్ ప్రతాప్ సింగ్ (43) తన భార్య సోనాల్ పరిహార్ (42) 10 ఏళ్ల కుమారుడు, 6 ఏళ్ల కుమార్తెతో కలిసి ప్లెయిన్స్ బోరోలోని ఓ ఇంట్లో నివసిస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 4వ తేదీన సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో ప్లెయిన్స్‌బోరో పోలీస్ డిపార్ట్‌మెంట్) కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది.

అందులో తేజ్ ప్రతాప్ గురించి ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే తేజ్‌ప్రతాప్ కుటుంబం నివసించే ఇంటికి చేరుకున్నారు. అక్కడ నలుగురూ విగతజీవులై కనిపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీరి మృతికిగల కారణాలు తెలియరాలేదు.

## పలు ప్రాంతాల్లో మూడవరోజు
# కొనసాగుతున్న ఐటీ సోదాలు

**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలో మూడవ రోజు శనివారం ఐటి అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. పలు చిట్ఫండ్స్, ఫైనాన్స్ సంస్థలపై ఈ సోదాలు జరుగుతున్నాయి. అమీర్పేట్, కూకట్పల్లి శంషాబాద్లో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. పూజ కృష్ణ ఎండీ కృష్ణ ప్రసాద్ ఇల్లు ఆఫీసులతో పాటు శంషాబాద్ రఘువీర్ ఇల్లు, ఇందు ఫార్చ్యూన్ సంస్థలపై సోదాలు జరుగుతున్నాయి. ఆదాయ పన్ను చెల్లించకుండా ఎగవేశారని.. పెట్టుబడులను రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టారనే ఆరోపణల్లో భాగంగా ఆయా సంస్థలపై ఐటీ అధికారులు తనిఖీలచే చేస్తున్నారు. ఇప్పటికే కీలకమైన డాక్యుమెంట్లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

## కానిస్టేబుల్లుగా ఎంపికైన యువకులకు సన్మానం

**కమాన్ పూర్** పాలకుర్తి మండలం కన్నాలకు చెందిన రమీజ్ తో పాటు మరో ముగ్గురు సివిల్ కానిస్టేబుల్ గా ఎన్నిక కాగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. కన్నాల మసీదు కమిటీ మరియు ఉప సర్పంచ్ పుట్ట రంజిత్ ఆధ్వర్యంలో రమీజ్ ను ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. కన్నాల జామియా మసీదు లో సివిల్ కానిస్టేబుల్ గా ఎన్నికైన డిష్ ఖదీర్ కుమారుడు రమీజ్ ను మసీదు కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఇమామే జామియా కట్టి పూల మాల వేసి శాలువాతో సన్మానించారు. స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో కష్టపడి చదివి నిరంతర కృషి తో లక్ష్యాన్ని సాధించి సివిల్ కానిస్టేబుల్ గా ఎన్నికైన రమీజ్ ను ముస్లిం సోదరులు ,గ్రామ ప్రజలు అభినందించారు. యువకులు రమీజ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగాలు సాధించాలని పలువురు కోరారు. కన్నాల ఉపసర్పంచ్ పుట్ట. రంజిత్ మరియు ఎంఏ జిమ్ ఓనర్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కన్నాల చెందిన నలుగురు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులను కన్నాల ఉపసర్పంచ్ పుట్ట. రంజిత్ సన్మానించారు ఉమ్మడి కన్నాలకు చెందిన కానిస్టేబుల్ కు సెలెక్ట్ అయిన నలుగురు యువకులను రెడ్డిరాజుల. నరేష్, రమీజ్,ఇస్లావత్. శ్యాంలాల్ ,ఇస్లావత్.శ్రావణ్, లను కన్నాల ఉప సర్పంచ్ పుట్ట. రంజిత్ మరియు అఫ్రోజ్ ఈ కార్యక్రమంలో ఉమ్మడి కన్నాల యువకులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఉంటాం....
### – కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షుడు సూర సమ్మయ్య

**కమాన్ పూర్** కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షుడు సూర సమ్మయ్య ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సమయం మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన డిమాండ్ల పైన యాజమాన్యం అవలంబిస్తున్న ధోరణి సరిగా లేదని అన్నారు. కేసారం కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులకు రావలసిన డిమాండ్లు కాంట్రాక్టు బేసిక్స్ రేట్స్ గురించి కార్మికులకు వివరించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల పనులు పూర్తయ్య వరకు ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధమే అని నాయకులు తేల్చి చెప్పారు. కాంట్రాక్టు కార్మికుల న్యాయంపారమైన డిమాండ్ నెరవేర్చి వరకు యజమాన్యంపై ఒత్తిడి తెచ్చి కార్మికులకు అండగా ఉంటామని సూర సమ్మయ్య మరియు కాల్వ ఆంజనేయులు తెలియజేశారు. ఈ ఆందోళనలో దాడి పోచమల్లు తిప్పని శ్రీనివాస్ కట్కూరి సురేష్ ముల్కల రాజేశం తలారి శంకర్ కత్తర్ల సతీష్ దేవి శ్రీనివాస్ రెడ పాక మల్లేశం కట్ల సంపత్ చిలగాని రాజేష్ కలవైన మల్లేశం దేవి శ్రీనివాస్ కలవైన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రెడ్డిని అడ్డుకున్న పోలీసులు
### – టీటీడీ కళ్యాణ మండపం దగ్గర ఉద్రిక్తత

**అదిలాబాద్** అదిలాబాద్ కాంగ్రెస్ నేత కంది శ్రీనివాస్ రెడ్డి తన ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న ప్రెషర్ కుక్కర్ల పంపిణీని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జోగు రామన్న మరోసారి అడ్డుకున్నారు. ప్రెజర్ కుక్కర్ల పంపిణీ వాహనాలను పోలీసులు సీజ్ చేసారు. జోగురామన్న డౌన్ డౌన్ అంటూ మహిళలు నినాదాలు చేసారు. వాహనాల ముందు బైఠాయించారు. జోగురామన్న, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కంది శ్రీనివాసరెడ్డికి వస్తున్న ఆదరణ తట్టుకోలేక జోగురామన్న కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో టిటిడి కల్యాణ మండపం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కంది శ్రీనివాసరెడ్డిపై వరుస కేసులు నమోదువుతున్నాయి. ఆదిలాబాద్ ప్రజల కోసం ఎన్నికేసులైనా భరిస్తానని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. కంది శ్రీనివాసరెడ్డిని అష్టదిగ్బంధనం చేయాలంటూ అధికారులపై జోగురామన్న ఒత్తిడి తెస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఓటమి భయంతో జోగురామన్న కుట్రలు చేస్తున్నారంటూ భగ్గుమంటున్నారు.

# లారీని ఢీకొట్టిన పాల వ్యాను..
# నలుగురికి తీవ్ర గాయాలు


**జంగారెడ్డిగూడెం** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం వేగవరం సమీపంలో అర్ధరాత్రి సమయంలో తల్లాడ ? దేవరపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళు_న్న పాల వ్యాను ఎదురుగా వస్తున్న వ్యక్తిని తప్పించబోయి అదుపుతప్పి లారీని ఢీకొట్టింది. నల్గొండ జిల్లా నుండి కాకినాడ పోర్టుకు బియ్యం లోడుతో వెళ్తున్న లారీని కొయ్యలగూడెం నుండి అశ్వారావుపేట వైపు వెళ్తున్న పాల వ్యాన్ ఢీకొట్టిన ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులను 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారి పై కిలోమీటర్లు మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. జంగారెడ్డిగూడెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దీక్ష

**హైదరాబాద్** చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా సనత్ నగర్ డివిజన్ జక్కాలని గాంధీ విగ్రహం వద్ద కాలనీవాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు., నందమూరి రామకృష్ణ దీక్షకు మద్దతుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు ప్రజల అభివృద్ధి కోసం తెలుగు ప్రజల కష్టాలను తీర్చే నాయకుడు చంద్రబాబునాయుడు అని ఆయన అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. త్వరలోనే సైకో ప్రభుత్వం పోయి మళ్ళీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఒక వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నం టిడిపి నాయకులు అడ్డుకున్నారు.

# బైకుల దొంగ అరెస్టు





**గుంటూరు.** జిల్లాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసామని జిల్లా ఏఎస్పీ శ్రీనివాస రావు వెల్లడించారు. నిందితుడి నుంచి 24 బైక్ లు స్వాధీనం చేసుకున్నాం. నిందితుడు రాఘవయ్య గా గుర్తించి అరెస్ట్ చేశాం. నిందితుడు పాత బైక్ లకు చెందిన అరిగి పోయిన తాళాలతో చోరీ చేస్తున్నాడు. నిందితుడు ఆసుపత్రి, బస్టాండ్, హోటల్స్, ఇంటిముందు పార్కింగ్ చేసిన బైక్ లు చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైంది. గతంలో బైక్ లు చోరీ పాల్పడిన నిందితుల పై దృష్టి సారించాం. బైక్ చోరీ లకు పాల్పడిన వారిపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు.

# ఉచిత పథకాలతో అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెడుతున్న రాజకీయ పార్టీలు

**చొప్పదండి** రాష్ట్రంలో రాజకీయ వాతావరణం రోజు రోజుకు వేడెక్కుతోంది ప్రజల సంక్షేమం ముసుగులో రాజకీయ పార్టీల నాయకులు ఒక పార్టీ కంటే మరొక పార్టీ మేనిఫెస్టో రూపకల్పనలో ఉచితాల మాయాజాలంతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు రాబట్టడానికి రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారని పలువురి అభిప్రాయం. రాష్ట్రంలో దేశంలో ప్రజల మౌళిక సదుపాయాలు మరచి ఆయా పార్టీలు ఓట్లు రాబట్టడానికి ప్రజలను ఆకర్షించడానికి ఉచిత పథకాల మేనిఫెస్టోలు చూస్తుంటే పల్లె ప్రాంతాల్లో వీధులలో వేలం పాటలు అగ్రాసు పాటలను మరిపిస్తున్నట్లు ఉందని పలువురు ముచ్చటించుకుంటున్నారు.కేవలం ఓట్లు దండుకొని పదవులు అధికారం పొందడానికి ఎన్నో ఎత్తుగడలను రాజకీయ నాయకుల వాగ్దానాలు కనిపిస్తాయి. రాష్ట్రం దేశం అప్పుల ఊబిలోకి వెళ్లి ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉచిత పథకాలు ఇచ్చి ఓ వైపు అధిక దరలు రోజు వారి జీవనవిధానానికి దిన దిన గండంగా గడుపుతున్న సామాన్య బలహీన వర్గాల ప్రజలకు తాత్కాలికంగా ఉపశమనం లభిస్తున్నప్పటికి వారి జీవితాలలో మార్పు రాకపోగా అష్టకష్టాలతో బతుకు బండి నడుపుతూ ఇబ్బంది పడుతున్నారు. ప్రజలకు కావాల్సింది ఉచిత పథకాలు కాదు వారి జీవన విధానంలో మార్పులు రావాలని కోరుతున్నారు. రాష్ట్రంలో ఓ వైపు నిరుద్యోగంతో 40 సంవత్సరాల వయస్సు వచ్చిన ఇంకా సెటిల్ కాని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.ప్రతి కుటుంబంలో ఉద్యోగం,ఉచిత విద్యా, ఉచిత మెరుగైన వైద్యం స్వయం ఉపాధి మార్గాలు, ప్రతి ఒక్కరూ సంపాదించే స్థాయిలో ఉండే పథకాలు రూపొందించి ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాడానికి కృషి చేసినప్పుడు తాత్కాలిక అట్రాక్షన్ ఉచిత పథకాలు ప్రజలకు అవసరం లేదు. అలాంటి దిశగా రాజకీయ పార్టీలు ఆలోచించకుండా ఒక పార్టీ కంటే మరొక పార్టీ మేనిఫెస్టో రకరకాల ఎత్తుగడలతో ప్రజలను ఆకర్షించడానికి నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలో లంచగొండి తనం, భూ కబ్జాలు,కల్తీ వ్యాపారాలు యదేచ్ఛగా జరుగుతున్న నియంత్రణ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.. రాజకీయ పార్టీలు మెలుకోని విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించే మేనిఫెస్టోలు తయారు చేసి ప్రజలకు ఆర్థికంగా ఎదగడానికి దోహదం చేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# అమెరికాలో విషాదం..
### అనుమానాస్పదంగా భారత సంతతి కుటుంబం మృతి



**న్యూజెర్సీ :** అగ్రరాజ్యం అమెరికా లో విషాదం చోటు చేసుకుంది. న్యూజెర్సీ రాష్ట్రంలో నివసిస్తున్న భారత సంతతికి చెందిన దంపతులు వారి ఇద్దరు పిల్లలు అనుమానాస్పద స్థితిలో మరణించారు. వారంతా ఇంట్లోనే శవాలై కనిపించారు. ఘటనపై న్యూజెర్సీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.భారత సంతతికి చెందిన తేజ్ ప్రతాప్ సింగ్ (43) తన భార్య సోనాల్ పరిహార్ (42) 10 ఏళ్ల కుమారుడు, 6 ఏళ్ల కుమార్తెతో కలిసి ప్లెయిన్స్ బోరోలోని ఓ ఇంట్లో నివసిస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 4వ తేదీన సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో ప్లెయిన్స్‌బోరో పోలీస్ డిపార్ట్‌మెంట్) కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. అందులో తేజ్ ప్రతాప్ గురించి ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే తేజ్‌ప్రతాప్ కుటుంబం నివసించే ఇంటికి చేరుకున్నారు. అక్కడ నలుగురూ విగతజీవులై కనిపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీరి మృతికిగల కారణాలు తెలియరాలేదు.

# కీచక టీచర్‌పై చర్యలు లేవు
### – అందోళన బాటలు బాధితులు

**కాకినాడ** ఉన్మాదుల రూపంలో కొంత మంది ఉపాధ్యాయులు ప్రవర్తిస్తున్నారు. తాజాగా పిఠాపురం ఆదిత్య స్కూల్లో కిరాచకపు సోషల్ టీచర్ దుర్గారావు ఆకృత్యాలు బయటపడిన విషయం తెలిసిందే. తీగ లాగితే డొంకంతా కదిలినట్లుగా ఇప్పటివరకు ఆదిత్య విద్యాసంస్థలలో ఇబ్బందులను ఎదుర్కొంటున్న బాధిత విద్యార్దినిలు ఒక్కరొక్కరిగా బయటకు వస్తున్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా స్కూల్ యాజమాన్యం రెండు రోజులుగా కాలయాపన చేస్తూ సమయాన్ని వృధా చేసినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కథంతా ఖాకీల కంట్రోల్ లోనే.... అయినా సరే పోలీసులు నోరు మెదపలదని వారంటున్నారు. శుక్రవారం కాకినాడ డిఎస్పి మురళీకృష్ణారెడ్డి సమక్షంలో విచారణ కొనసాగింది. విచారణ సమయంలో మీడియా వారిని అనుమతించలేదు. విచారణ అనంతరం మీడియాకు వాయిస్ ఇవ్వకుండా ముఖం చాటేసారు. ఇదే ఉపాధ్యాయుడు గతంలో కూడా పలువురి విద్యార్థినిలపై వేధింపులకు పాల్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం పిఠాపురం ఆదిత్య స్కూల్ లో ఐసీడీఎస్ అధికారులు విచారణ చేసారు. ఈ కిరాచకపు ఉపాధ్యాయునికి సహకరించిన ప్రిన్సిపాల్ తో పాటుగా మరొక ఇద్దరిని తక్షణమే విధుల నుండి తొలగించాలని బాధితుల డిమాండ్ చేస్తున్నారు. నిన్నటి నుండి స్కూల్ గేటు ఎదుట టెంట్ వేసి విద్యార్థిని తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళనకు దిగారు. ..

# ఎల్బీ నగర్‌లో పలు అభివృద్ధి పనులు
### – ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**రంగారెడ్డి** ఎల్బీనగర్ నియోజకవర్గం లో మాన్సూరబాద్ డివిజన్ ఈస్ట్ కాలనీల ఆత్మీయ సమ్మేళనం ఎస్వీ కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ యంఎల్ఏ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. పలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం లో 974 కాలనీ లు ఉన్నాయి..365 రోజులు అన్ని కాలనీ లకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. ఎన్నో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు వెశాము..కోత్తగా 4 కోట్లు రూపాయాలతో ట్రాంక్ ల్యాన్ ఎర్పాటు చేశామని అన్నారు.??45 రోజులలో అన్ని కాలనీల్లో డ్రైనేజీ లు మరియు మంచి నిరు సమస్యతో పాటు వర్షం నీరు ఎక్కడ కూడా నిలవకుండా ఎర్పాటు చేశాం. రాష్ట్రంలో ఏ నియోజకవర్గం కూడా పెద్ద నియోజకవర్గం లెదు. మన ఎల్బీనగర్ నియోజకవర్గం ఉంది. రాబోయే కాలంలో అన్ని కాలనీల్లో అన్ని వసతులు పరిష్కారం చేస్తామని అయన అన్నారు. ఎల్బీనగర్ ను ఎవరు గుర్తు పట్టకుండా అబివృద్ధి పనులు చేశాం. నాగోల్ లోని మురుగు నీళ్ళు శుద్ధి చేస్తామని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుమార్ 3000 కోట్లు తో అభివృద్ధి చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో ఏ అభివృద్ధి పనులు చేయాలని ప్రణాలిక చేశామని అన్నారు.

# అత్యధిక ముందస్తు జననాలు భారత్‌లోనే...

**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా 2020లో అత్యధిక ముందస్తు జననాలు (3.02 మిలియన్లు) భారత్‌లోనే సంభవించినట్టు లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. మొత్తం ముందస్తు జననాల్లో 20 శాతం భారత్‌లోనే జరిగాయని పేర్కొంది. ఆ తర్వాతి స్థానాల్లో పాకిస్థాన్, నైజీరియా, చైనా, ఇథియోపియా, బంగ్లాదేశ్, కాంగో, అమెరికా నిలిచాయి. ఈ 8 దేశాల్లోనే మొత్తం 50 శాతం జననాలు జరిగాయి. పేద, మధ్య ఆదాయ దేశాలతో పాటు గ్రీస్, అమెరికా వంటి సంపన్న దేశాల్లోనూ ముందస్తు జననాల రేటు 10 శాతం కంటే ఎక్కువగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్నది.

ప్రపంచ వ్యాప్తంగా 13.4 మిలియన్ల శిశువులు నెలలు నిండకుండానే పుట్టారని అధ్యయనం అంచనా వేసింది. 2010-2020 మధ్య ఈ తరహా జననాల ప్రపంచ వార్షిక రేటు కేవలం 0.14 శాతం మాత్రమే తగ్గింది. ఈ నేపథ్యంలో ఈ విధంగా జన్మించిన చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అధ్యయనం పిలుపునిచ్చింది. అలాగే గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, పోషకాహారం పైనా దృష్టి సారించాలని సూచించింది. 'నెలలు నిండకుండానే పుట్టిన పిల్లలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం' అని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ ఆఫ్ మెటర్నల్ అన్షు బెనర్జీ తెలిపారు.

## ఇజ్రాయిల్ మీదకు
# సుమారు 5 వేల రాకెట్ల ప్రయోగం



**గాజా :** ఇజ్రాయిల్ మీదకు సుమారు 5 వేల రాకెట్లను ప్రయోగించినట్లు హమాస్ గ్రూపు తెలిపింది. ఆ దేశంపై ఆపరేషన్ అల్ అక్సా ఫ్లడ్ చేపట్టినట్లు హమాస్ వెల్లడించింది. గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయిల్ నగరాల దిశగా కేవలం తొలి 20 నిమిషాల్లోనే దాదాపు 5 వేల రాకెట్లను ఫైర్ చేసినట్లు హమాస్ వెల్లడించింది. సుమారు రెండు గంటల పాటు ఆ ఫైరింగ్ ఏకధాటిగా కొనసాగినట్లు తెలుస్తోంది. దక్షిణ బోర్డర్ వద్ద హమాస్ విధ్వంసానికి దిగడంతో.. ఇజ్రాయిల్ అప్రమత్తమైంది. యుద్ధాన్ని ప్రకటిస్తూ రణగర్జన చేసింది. హమాస్ మిలిటెంట్లు చొరబడిన ప్రాంతాల్లో ఐడీఎఫ్ దళాలు రంగంలోకి దిగాయి.

## ఘర్షణకు దారి తీసిన పహిల్వాల్ల వాగ్వాదం

**హైదరాబాద్** ఎల్బీ స్టేడియంలో రెండు వర్గాలు ఘోరంగా కొట్టుకున్నారు. ఇది చూసిన ప్రేక్షకులు పరుగులు పెట్టారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన మోదీ కేసరి దంగల్(కుస్తీ) పోటీల్లో వివాదం చెలరేగింది. ఓ పక్క మ్యాచ్ జరుగుతుండగా.. ఇద్దరు పహిల్వాన్ల మధ్య వాగ్వాదం జరిగి, పరస్పరం దాడులు చేసుకున్నారు. కుర్చీలతో ఇరువర్గాలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోగా.. పలువురికి గాయాలయ్యాయి. పహిల్వాన్ల దాడులతో భయాందోళనకు గురైన ప్రేక్షకులు స్టేడియం నుంచి బయటకు పరుగులు తీశారు. పోలీసులు ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నారు.

## రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల ?

**హైదరాబాద్** తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు రెండురోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. 8 నుంచి 10వ తేదీలోపు ఏ క్షణమైన షెడ్యూల్ విడుదల కావచ్చని ఈసీ వర్గాలు తెలిపాయి.తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఈ ఎన్నికల ప్రక్రియ నవంబర్ రెండోవారంలో మొదలై డిసెంబర్ మొదటి వారంలో ముగుస్తుందని ఈసీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా వెల్లడించింది. రాజస్థాన్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మిజోరంలో పోలింగ్ ఒకే దశలో నిర్వహించాలని ఈసీ ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం. ఛత్తీస్గఢ్లో రెండు దశల్లో నిర్వహించనున్నట్టు తెలిసింది. 2018లో కూడా ఇలాగే పోలింగ్ నిర్వహించారు.

## దసరా ఉత్సవాల వరకు ఈవోగా భ్రమరాంబ

**విజయవాడ** విజయవాడ దుర్గగుడి ఈవో భ్రమరాంబను బదిలీ చేస్తూ, కొత్త ఈవోగా ఎం.శ్రీనివాస్ను నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం వైద్యశాఖలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ను అక్కడి నుంచి రిలీవ్ చేయాల్సి ఉంది. ఆ తర్వాత దేవాదాయశాఖ ఆదేశాలతో ఈవోగా బాధ్యతలు తీసుకోవాలి. ప్రస్తుతం ఆయన రిలీవ్ కాని నేపథ్యంలో దసరా ఉత్సవాల వరకు భ్రమరాంబ ఈవోగా కొనసాగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రమాదకరంగా హనుమంతపురం రోడ్డు

**తిరుపతి** పిచ్చాటూరు మండలం ఎస్ఎస్బి పేట హనుమంతపురం రోడ్డు గుంతలమయంగా ఉంది. ప్రమాదాలకు నిలయంగా మారింది. హనుమంతపురం రోడ్డుకు కంకర తోలి.. పనులు మధ్యలో ఆపేశారు. దీంతో కంకర రోడ్డు గుంతలమయంగా ఏర్పడింది. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచింది. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు రోడ్డు పనులు పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

## మహిళలు నైటీలు ధరిస్తే జరిమానా ?

**ఏలూరు** పశ్చిమ గోదావరి జిల్లా తోకలపల్లి గ్రామంలో మహిళలు, యువతులు పగటిపూట నైటీలను వేసుకోవటాన్ని గ్రామపెద్దలు నిషేధించారు. పగటిపూట వీటిని వేసుకొంటే రెండు వేలు జరిమానా, చూసి చెప్పిన వారికి వెయ్యి బహుమానం ఇస్తారట. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో నిడమర్రు ఎమ్మార్వో ఎం.సుందర్రాజు ఎస్ఐ విజయకుమార్ గ్రామంలో పర్యటించి వాస్తవాలు తెలుసుకొన్నారు. తెలుగు సాంప్రదాయం, సంస్కృతిని కాపాడాలనే ధ్యేయంతో పగటిపూట మహిళలు నైటీలను ధరించి రహదారులపైకి రాకూడదని నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు...

## ఎమ్మెల్యేను అడ్డుకున్న ఆశా వర్కర్లు

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా జిన్నారం గుమ్మడిదల మండలంలో ఎమ్మెల్యేకు నిరసన సెగ తగిలింది. జిన్నారం గుమ్మడిదల మండలంలోని పలు అభివృద్ధి శంకుస్థాపనలు ప్రారంబోత్సవాల కార్యక్రమాలకు వచ్చిన పఠాన్ చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని ఆశా వర్కర్లు అడ్డుకున్నారు. పోలీసులు వారిని ఆశా వర్కర్లను పక్కకు తీసికెళ్లిపోయారు. ఆశా వర్కర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నిరసన కారులు నినాదాలు చేసారు.

# పసి పిల్లలకు లైంగిక విద్యపై అవగాహన

**సిద్దిపేట :** మాటిమాటికి తడుముతుంటే ముద్దు చేస్తున్నారేమో అనుకుంటారు. అది రాక్షస స్పర్శ అని తెలియని పసితనం పాపం. ఏవేవో మాటలు చెబుతూ ఒంటిమీద చేతులేస్తే అది ప్రేమని సరిపెట్టుకుంటారు. వాళ్ళు అది కాటేసే కర్కసత్వమని ఆలోచించని అమాయకత్వం వారిది. ఆ పసి పిల్లలకు లైంగిక విద్యపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.పసికందులపై అత్యాచారం, చిన్న పిల్లలపై లైంగిక హింస, మేనమామే కోడలితో అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన. ఇవన్నీ మనం పేపర్లో నిత్యం చదివేవి. చదివి కలక చెందుతాం తప్ప వీటిపై పిల్లలకి అవగాహన కల్పించాలని ఎప్పుడూ అనుకోము. ఈ దుర్ఘటనలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ ని కలిచివేసేవి. వారిపై అఘాయిత్యం జరిగిందని వారు గుర్తించలేరు. సమస్య పెద్దదైతే తప్ప ఇవి తల్లిదండ్రుల దృష్టికి రావు. వీటిని నివారించడానికి నడుము కట్టారు లిల్లీ మేరి. ఈ అంశంపై తమ తోటి సహాధ్యాపకులతో, స్నేహితులతో, బంధువులతో చర్చలు జరిపింది ఆమె. అందులో అందరూ అవగాహన కల్పించాలని చెప్పారే కానీ దీనిపై అవగాహన కల్పిస్తున్న వారు కొద్దిమంది అని తెలుసుకుంది. ఎంతోమంది చిన్నారులు రాక్షసత్వానికి బాధితులే అని తెలుసుకుంది అన్నారు డాక్టర్ లిల్లీ మేరి.

### ప్రతికూల పరిస్థితులు:

పిల్లలకు శిక్షణ ఇవ్వడానికి వెళ్ళినప్పుడు కొన్నిచోట్ల పరిస్థితి భిన్నంగా ఉండేది. మీారు పిల్లలకు లేనిపోని ఆలోచన తీసుకువచ్చి చిన్న విషయం కూడా అనుమానించేలా చేస్తున్నారు. మా పాఠశాలలో ఇవి అవసరం లేదు. మా స్కూల్లో పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకుంటామని వారికి సమాధానాలు ఎదురయ్యేవి. మేం పిల్లలకేం అసభ్యకర విషయాలు చెప్పము. లైంగిక హింస నుంచి వారిని వారు ఎలా కాపాడుకోవాలో శిక్షణ ఇస్తామని లిల్లీ మేరి వారిని ఒప్పించేవారు. ఇప్పటివరకు సుమారు 20 వేల మంది చిన్నారులకు దీనిపై ఉచితంగా అవగాహన కల్పించారు లిల్లీ మేరి.

### ఎలా గుర్తించాలి ..ఏం చెప్పాలి

లైంగిక హింసకు గురైన చిన్నారులను పెద్దలు ఎలా గుర్తించాలి. పిల్లలు వారిని వారు ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పిస్తారు.

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఏమి గమనించాలి:

(1). పిల్లలు ఎప్పుడూ లేనివిధంగా ఎవరిని దగ్గరకు రానివ్వకపోవడం, భయము, చికాకుతో ఉండటం చురుకుదనం తగ్గటం ఇలాంటి ప్రవర్తనా పరమైన మార్పులు గుర్తించాలి. (2). తరగతి గదిలోని మాస్టారు వచ్చినప్పుడు ఇష్టపడకపోవడం. (3). ఇంటికి ఎవరైనా పెద్దలు వస్తే తలుపులు ముయ్యడం, వారికి దూరంగా వెళ్లడం వంటివి చేస్తున్న.., (4). ఎప్పుడు ఒకరి ఇంటికి వెళ్లి అక్కడికి వెళ్లడం మానేసిన ఏమి జరిగిందో అడగాలి.

# కేసీఆర్‌కు సెంటిమెంట్ కలిసొచ్చేనా.?

ప్రకటించాలని కేసీఆర్ ఆలోచన. దసరా కానుకగా మేనిఫెస్టోను ప్రకటిస్తారని ఆ తర్వాత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా పార్టీ పరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలుస్తోంది.

### కాంగ్రెస్ పథకాలకు దీటుగా

కాంగ్రెస్ ప్రకటించిన హామీల అమలు సాధ్యాసాధ్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు కష్టసాధ్యమేనని ఆర్థిక వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని ప్రజలకు వివరిస్తూనే పెన్షన్ల మొత్తాన్ని పెంచేందుకు దాదాపు నిర్ణయం జరిగిందని తెలుస్తోంది. నిరుద్యోగ భృతి రైతుబంధు పెంపు రైతు రుణమాఫీ వంటి అంశాల పైన నిర్ణయం తీసుంటారని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ ప్రకటించిన వంట గ్యాస్ సబ్సిడీ ప్రకటనకు దీటుగా కొత్త పథకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ సభలో ప్రజల మ్నుందుకు వస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో, ఈ సభలో కేసీఆర్ చేసే ప్రకటనలపై ఆసక్తి నెలకొంది.

# మరింతగా దిగజారిన ఢిల్లీ గాలి నాణ్యత

ఏక్యూఐ 201-300 ఉంటే పూర్, ఏక్యూఐ 301-400 ఉంటే వెరీ పూర్, 401-500 ఉంటే తీవ్రంగా పరిగణిస్తారు. రాజధానిలో గాలి నాణ్యత పేలవంగా ఉండటంతో కేంద్ర ప్రభుత్వ ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ చర్యలు ప్రారంభించింది. హెూటళ్లు, రెస్టారెంట్లలో బొగ్గు వాడకాన్ని నిషేధించాలని, కాలుష్య పరిశ్రమలపై కఠినంగా వ్యవహరించాలని జాతీయ రాజధాని ప్రాంతంలోని స్థానిక అధికారులను ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ ఆదేశించింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) అనే కాలుష్య నియంత్రణ ప్రణాళికలో భాగంగా ఉన్న చర్యలు చేపట్టింది.
గ్రాప్ 1వ దశను ప్రారంభిస్తూ కమిషనర్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఈ ప్రాంతంలో గాలి నాణ్యత క్షీణించడాన్ని నిరోధించడానికి కట్టడి చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పుకొచ్చింది. దేశ రాజధాని పరిధిలో గాలి నాణ్యత మరింతగా క్షీణించకుండా ఉండేందుకు రాజధాని పరిధిలో గ్రాప్ మొదటి దశను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. గ్రాప్ చేపట్టే చర్యలను నాలుగు దశలుగా వర్గీకరించారు. స్టేజ్-1 పూర్ (ఏక్యూఐ 201-300), స్టేజ్-2 వెరీ పూర్ (ఏక్యూఐ 301-400), స్టేజ్-3 తీవ్రం (ఏక్యూఐ 401-450), స్టేజ్-4 సివియర్ ప్లస్ (ఏక్యూఐ ൳450). అయితే పంజాబ్ లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం ప్రారంభించాక ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణించడాన్ని గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. ఏక్యూఐ స్థాయిలను 6 ప్రదేశాల్లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (%జూజదీ%) కొలుస్తుంది. అక్టోబర్ 6వ తేదీన పంజాబ్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ద్వారా మొత్తం 91 చోట్ల వ్యవసాయ వ్యర్థాలను కాల్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ హార్వెస్టింగ్ సీజన్ లో మొత్తంగా 845 కేసులు వెలుగుచూశాయని అధికారులు తెలిపారు. గత ఆరు రోజుల్లోనే అమృత్‌సర్ జిల్లాలో 345 కేసులు నమోదయ్యాయి. అక్టోబర్ 6వ తేదీన అమృత్‌సర్‌లో 41, తర్న్ తరణ్ లో 15, పాటియాలా 10, సంగ్రూర్ లో 6 ప్రాంతాల్లో పంట వ్యర్థాలను కాల్చిన ఘటనలు నమోదయ్యాయి.

### అత్యంత కాలుష్య నగరం ఢిల్లీ

వాయు కాలుష్యంలో భారత్‌లో ఢిల్లీనే అత్యంత కాలుష్య నగరంగా ఉంది. గత ఏడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది సెప్టెంబరు మధ్య కాలంలో వాయు కాలుష్యాన్ని పరిశీలిస్తే ఢిల్లీలోనే అత్యంత ఎక్కువ కాలుష్యం నమోదైనట్లు పరిశోధనల ఆధారంగా వెల్లడైంది. రెండవ అత్యంత కాలుష్య నగరంగా పట్నా ఉంది. ఆ తర్వాత ముజఫరాబాద్, ఫరీదాబాద్, నోయిడా, ఘజియాబాద్, మీరట్, నల్బారి, అసన్‌సోల్, గ్వాలియర్ వరుస స్థానాల్లో ఉన్నాయి. రెస్పిరర్ లివింగ్ సైన్స్ నివేదిక ప్రకారం ఈ విషయం వెల్లడైంది. వీరు సెన్సార్ ఆధారిత నెట్‌వర్క్ సహాయంతో గాలి నాణ్యత, వాతావరణ పరిస్థితులు సహా పలు అంశాలను దృష్టిలోకి తీసుకుని పరిశోధన చేపట్టారు. భారతదేశంలో అత్యంత స్వచ్ఛమైన గాలి కలిగిన నగరంగా మిజోరాం రాష్ట్రంలోని ఐజ్వాల్ నిలిచింది. అక్కడ పీఎం2.5 సాంద్రత క్యూబిక్ మీటరుకు 11 మైక్రోగ్రాములు మాత్రమే ఉంది. దీంతో అక్కడ గాలి అత్యంత స్వచ్ఛంగా ఉంది. ఐజ్వాల్ తర్వాత కర్ణాటకలోని చిక్‌మంగుళూరు, హర్యానాలోని మండిఖేరా, కర్ణాటకలోని చామరాజనగర్, మడికేరి, విజయపుర, రాయచూర్, శివమొగ్గ, గడగ్, మైసూర్ నగరాలు ఉన్నాయి. కర్ణాటకలోని ఎనిమిది నగరాల్లో స్వచ్ఛమైన గాలి ఉన్నట్లు వెల్లడైంది.

# 6 గ్యారంటీలే కాదు తులం బంగారం కూడా

భావిస్తున్నారు.

### ఆరు గ్యారంటీలతో ప్రజల్లోకి వెళ్తున్న కాంగ్రెస్

ఆరు గ్యారంటీలతో ప్రజల్లోకి వెళ్తున్న తెలంగాణ కాంగ్రెస్ మరో సంచలన హామీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు స్కీం కింద రైతులకు ఎకరాకు ఏటా పదివేలు అందిస్తుండగా తాము అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15 వేలు అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

కౌలు రైతులకు సైతం రైతు బంధు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తున్న హస్తం పార్టీ అన్ని వర్గాలను ఆకర్షించేలా మేనిఫెస్టో రూపొందించాలని ప్లాన్ చేసింది. మహిళలు, రైతులు, విద్యార్థులు, పేదలు ఇలా అన్ని వర్గాలను ఆకట్టుకునే హామీలపై కసరత్తు చేస్తోంది. ఇందుకోసం మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో మేనిఫెస్టో కమిటీని కూడా ఏర్పాటు చేసింది. విద్యార్థులకు ఉచిత మెట్రో ప్రయాణం, ఫ్రీ వైఫై లాంటి పథకాలపైనా ఆలోచనలు చేస్తోంది.

### కల్యాణ మస్తు పథకంలో భాగంగా బంగారం

బీఆర్ఎస్ అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ పథకానికి మరో పేరు పెట్టి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారంలోకి వస్తే కల్యాణలక్ష్మీ స్థానంలో పసుపు - కుంకుమ అనే పథకం తీసుకురావాలని మేనిఫెస్టో కమిటీకి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ పథకం కింద పెళ్లి కూతురుకు రూ. లక్ష నగదుతో పాటు తులం బంగారం అందించాలని జీవన్ రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ అంశంపై ప్రస్తుతం సాధ్యాసాధ్యాలను మేనిఫెస్టో కమిటీ పరిశీలన జరపుతోంది. పెళ్లి అంటే ఎక్కువ ఖర్చు బంగారం కోసమే ఉంటుంది కాబట్టి తులం ఇస్తే మహిళల్లో అనూహ్యమైన స్పందన ఉంటుందని అంచనా వేస్తున్నారు.

### ఈ సారి తెలంగాణ ఎన్నికల్లో ఉచితాల వరద ఖాయం

తెలంగాణలో ఈ సారి ఎన్నికల పోరులో మేనిఫెస్టోలు ఉచిత పథకాలతో హోరెత్తడం ఖాయంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పథకాలకు కౌంటర్ ఇచ్చేందుకు కేసీఆర్ ప్రత్యేకమైన కసరత్తు జరుపుతున్నారు. అన్ని వర్గాలకు ఎంతో కొంత మేలు జరిగేలా చూస్తే ఓట్ల వర్షం కురుస్తుందని అంచనా వేస్తున్నారు. ఇందు కోసం మేధోమథనం జరుపుతున్నారు. ఈ నెలలోనే మేనిఫెస్టోలతో తెలంగాణ ఓటర్లపై ఉచిత పథకాల వరద కురవడం ఖాయంగా కనిపిస్తోంది.

# చంద్రబాబుకు మద్దతుగా "కాంతితో క్రాంతి"

కూడా మద్దతు ప్రకటించారు. సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నేతలందరూ నినదించారు. అటు రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి దీపాలు వెలిగించగా హైదరాబాద్‌లో నారా భువనేశ్వరి కొవ్వొత్తులు వెలిగించారు. ఇక ఎన్టీఆర్ భవన్ వద్ద ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టీడీపీ నేతలు దీపాలు వెలిగించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా హైదరాబాద్, బెంగళూరులో కూడా టీడీపీ అభిమానులు దీపాలు వెలిగించి బాబుకు మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమం సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నిజాయితీగా రాజకీయాలు చేసిన పున్నమి చంద్రుడు చంద్రబాబు అని, చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చి రాష్ట్రంలో వెలుగులు నింపాలని అన్నారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసి చంద్రబాబును జైల్లో ఉంచారని, ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేశారని ఆరోపించారు.

29 రోజులైందని, ఏమైనా ఆధారాలు సంపాదించారా? అని ప్రశ్నించారు. కార్యకర్తల కష్టంతో నడిచే పార్టీ టీడీపీ అని, తమ పార్టీకి చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విరాళాలు వచ్చాయన్నారు. తమ పార్టీకి 40 ఏళ్ల చరిత్ర ఉందని, నిన్న, మొన్న వచ్చిన వైసీపీకి వందల కోట్లు ఎలా వచ్చాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రశ్నించడమే చంద్రబాబు చేసిన తప్పా? అని నిలదీశారు. 'ప్రజలకు అండగా ఉండటం చంద్రబాబు చేసిన తప్పా? రాష్ట్రంలోని ప్రకృతి వనరులను వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోంది. చంద్రబాబు జీవితం తెల్లకాగితం, తెరిచిన పుస్తకం చంద్రబాబు చేసిన అభివృద్ధి గురించి 29 రోజులుగా చర్చిస్తున్నారు' అని అచ్చెన్నాయుడు అన్నారు. కాగా చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛంధంగా తమ ఇళ్లల్లోని లైట్లు 5 నిమిషాలపాటు ఆపేసి బాల్కనీ, వీధుల్లోకి వచ్చి మొబైల్ టార్చ్‌లు, టార్చ్‌లైట్లతో వెలుగులు ప్రదర్శించారు.

ఈ దృశ్యాలను బాబును నేను అనే హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా వినూత్న కార్యక్రమాలకు టీడీపీ పిలుపునిస్తుంది. ఇటీవల మోత మోగిద్దాం అనే కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.

# ఇజ్రాయెల్‌కు అండ

స్థానికులు, విదేశాలకు చెందిన పౌరులు క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌కు భారత్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్‌లో ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందనపై భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి నౌర్ గిలెన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి నౌర్ గిలెన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ నైతిక మద్దతు ఎంతో అవసరమని చెప్పారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ బలపడుతుందని.. హమాస్ ఉగ్రవాదులపై విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని అమెరికా కూడా తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు తెలిపారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ ప్రభుత్వానికి అమెరికా అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. ఇక తమ దేశం యుద్ధంలో ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ అధికారికంగా వెల్లడించారు. హమాస్ ఉగ్రవాదులు క్రూరమైన మెరుపు దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ దాడులకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని తీవ్రంగా హెచ్చరించారు. హమాస్ ఉగ్రవాదులు ప్రవేశించిన ప్రాంతాల్లో ఉన్న పౌరుల్ని సురక్షిత తరలించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌దే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్‌పై దాడులు ప్రారంభించి హమాస్ భారీ తప్పు చేసిందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డి కాదు 'రేటెంత రెడ్డి'

రాజీనామా చేసి నా సమక్షంలోనే బీఆర్ఎస్ లో చేరారు అని వెల్లడించారు. నేడు ఆయనను రేవంత్ రెడ్డి అనడంలేదు రేటెంత రెడ్డి అంటున్నారు పాపం కాంగ్రెస్ పార్టీకి అలాంటి పరిస్థితి వచ్చింది అంటూ కేటీఆర్ వ్యంగ్యం ప్రదర్శించారు. మరో విషయం కూడా రాసిపెట్టుకోండి ఎన్నికలైన మరునాడే గెలిచిన పదో పన్నెండు మందో ఎమ్మెల్యేలతో కలిసి ఇదే రేవంత్ రెడ్డి బీజేపీలోకి జంప్ చేయకపోతే నన్ను నిలదీయండి అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "ఈ రేవంత్ రెడ్డి ఒరిజినల్ గా కాంగ్రెస్ మనిషి కాదు, ఒరిజినల్ గా ఆర్ఎస్ఎస్ మనిషి. 1999లో కిషన్ రెడ్డి కార్వాన్ లో పోటీ చేస్తే ఆయనకు ఎన్నికల ఏజెంటుగా రేవంత్ రెడ్డి వ్యవహరించాడు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా పనిచేశాడు. అందుకే ఆనాటి నుంచి నేటి వరకు బీజేపీతో తెరచాటు చీకటి అనుబంధం కొనసాగిస్తున్నాడు. ఆ గాడ్సేను గాంధీభవన్ లో కూర్చోబెట్టింది ఆ ఆర్ఎస్ఎస్, బీజేపీ వాళ్లే. మైనారిటీలు ఆలోచించాలి. ఢిల్లీ నుంచి ఒకాయన వస్తాడు మీరు బీజేపీకి బి టీమ్ అంటాడు. ఇంకొకాయన వస్తాడు, మీరు కాంగ్రెస్ కి బి టీమ్ అంటాడు. ఎవరికో బి టీమ్ అవ్వాల్సిన అవసరం మాకేముంది? ఈ 23 ఏళ్లలో ఎలా తెలంగాణ ప్రజలను నమ్ముకుని ముందుకు వెళ్లామో, ఇకపైనా అలాగే ముందుకు వెళతాం మేం ఎవరికీ బి టీమ్ కాదు. తెలంగాణ ప్రజల ఎ టీమ్ ఏదైనా ఉందంటే అది బీఆర్ఎస్ పార్టీనే. ఎవరికో తొత్తుగా, ఎవరికో తోక పార్టీగా ఉండాల్సిన ఖర్మ మాకేం లేదు. కేంద్రంలో కూడా మా పాత్ర లేనిదే ప్రభుత్వాలు ఏర్పడని పరిస్థితి తీసుకువస్తాం" అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

# బీజేపీని అయోమయానికి గురి చేస్తున్నారా.?

కానీ టీడీపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామంటున్నారు. అక్కడే క్లారిటీ మిస్ అవుతోంది.

### టీడీపీతో కలిసి పోటీ చేయడం ఖాయం - మరి బీజేపీ ప్రస్తావన ఎందుకు.?

పవన్ కల్యాణ్ బీజేపీతో కలిసి పోటీ చేస్తే ఓట్లు వస్తాయి కానీ సీట్లు రావని అన్నారు. టీడీపీతో కలిసి పోటీ చేస్తే తిరుగు ఉండదని నమ్ముతున్నారు. అదే విషయాన్ని చెబుతున్నారు. టీడీపీతో పోటీ చేయడం ఖాయమని సమన్వయ కమిటీని కూడా నియమించుకుంటున్నామన్నారు. బీజేపీతో ఎలాంటి అంశాలు చర్చించకుండా చంద్రబాబుతో ములాఖత్ అయిన తర్వాత పొత్తు విషయం ప్రకటించారు. దీంతో బీజేపీతో జనసేన మైత్రి ముగిసిపోయిందని అంతా అనుకున్నారు. అయితే బీజేపీ కూడా కలిసి వస్తుందని నమ్ముతున్నానని ఆయన పదే పదే చెబుతున్నారు. అసలు బీజేపీ ప్రస్తావన తీసుకు రావాల్సిన అవసరం ఏమిటన్నది మాత్రం రాజకీయవర్గాలకు అంతు చిక్కకుండా ఉంది.

### ఏపీ గురించి పట్టించుకునే తీరిక లేని బీజేపీ హైకమాండ్

అయితే ఏపీ రాజకీయాలపై బీజేపీ హైకమాండ్ పట్టించుకునే తీరిక లేకుండా పోయింది. ఇటీవలి కాలంలో ఒక్క అగ్రనేత కూడా ఏపీలో పర్యటించలేదు. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఏపీలో అమిత్ షాతో పాటు జేపీ నడ్డా చెరో సభను ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్‌సీపీని విమర్శించారు. అదే రాజకీయం. జనసేనతో కలిసి ఉన్నారో లేదో వారు చెప్పలేదు. జనసేనను పిలవలేదు. మళ్లీ ఏపీ గురించి పట్టించుకోలేదు. ఎన్డీఏ మీటింగ్ కు పవన్ ను ఆహ్వానించారు. ఆయన వెళ్లి వచ్చారు. తాను చెప్పాలనుకున్నది చెప్పానని ఆయన అంటున్నారు. కానీ బీజేపీ హైకమాండ్ ఇక్కడ రాష్ట్ర నేతలకూ సమాచారం ఇవ్వకపోవడంతో ఎలాంటి విధానాన్ని పాటించాలో చెప్పకపోవడంతో వారికి స్పష్టత లేదు. పొత్తులపై కేంద్ర పార్టీ ఆదేశాలకు అనుగుణంగా వెళ్తామని చెబుతున్నారు. కానీ అక్కడ్నుంచి ఏ ఆదేశాలు రావడం లేదు.

### బీజేపీని పవన్ ఎందుకు ఫోర్స్ చేస్తున్నారు.?

ఏపీలో బీజేపీకి కొన్ని పరిమితులు ఉన్నాయి. ప్రస్తుత అధికార పార్టీ వైసీపీ బీజేపీకి ఎంత మేర కావాలో అంత మేర సపోర్టుగా ఉంటోంది. ఏ విషయంలోనూ ఇబ్బంది పెట్టడం లేదు. కావాల్సినప్పుడల్లా సహకరిస్తోంది. ఇంతగా సహకరిస్తున్న పార్టీని దూరం చేసుకోవడం ఎందుకన్న అభిప్రాయంతో ఆ పార్టీ అగ్రనేతలు ఉన్నారన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో వైసీపీ సహకరించినా ఎట్టి పరిస్థితుల్లోనూ నేరుగా పొత్తులు పెట్టుకోదు. అదే మైనస్. బీజేపీ 2014 నాటి పొత్తులతో పోటీ చేస్తే ప్రయోజనం ఉంటుంది. కానీ అలా చేయాలంటే ముందు వైసీపీకి దూరమన్న భావన కల్పించాలి. అదే ఇప్పుడు బీజేపీకి పెద్ద చిక్కుగా మారింది.

# విలీనానికి బ్రేక్, సింగిల్‌గానే పోటీ.?

నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

### చక్రం తిప్పిన రేవంత్ రెడ్డి

కాంగ్రెస్‌లోకి షర్మిల రాకను మొదటి నుంచి రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. ఒకవేళ షర్మిల కాంగ్రెస్‌లో చేరితే ఎలాంటి పరిణామాలు ఉంటాయన్న దానిపై హైకమాండ్‌కు నివేదికలు పంపించారు. వచ్చే ఎన్నికల్లో పాలేరు నుంచి పోటీ చేయనున్నట్లు షర్మిల గతంలో ప్రకటించారు. చక్రం తప్పిన రేవంత్ రెడ్డి, వ్యూహాత్మకంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్‌లోకి తీసుకొచ్చారు. పాలేరు నుంచి ఆయనకు టికెట్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. 2018 ఎన్నికల్లో చంద్రబాబుతో పొత్తు పెట్టుకోవడం వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని, ఇప్పుడు షర్మిలను తెలంగాణ కాంగ్రెసలో చేర్చుకుంటే అదే పరిస్థితి పునరావృతమవుతుందని నేతలు హైకమాండ్ కు స్పష్టం చేశారు.

### డీకే శివకుమార్ సంప్రదింపులు

స్థానిక నేతలు పార్టీ విలీనానికి అడ్డుపడటంతో షర్మిల కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో సంప్రదింపులు జరిపారు. ఇటీవల హైదరాబాద్‌లో డీకే శివకుమార్‌తో జరిగిన భేటీలో విలీనంపై చర్చించారు. అంతకుముందు ఢిల్లీలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీని కలిశారు. దీంతో వైఎస్సార్‌టీపీ విలీనం ఖాయమంటూ వార్తలొచ్చాయి. ఆ తర్వాత ఎలాంటి ముందడుగు పడలేదు. డెడ్ లైన్ విధించినా విలీనం అంశంపై హస్తం పార్టీ క్లారిటీ ఇవ్వకపోవడంతో ఒంటరిగానే బరిలోకి దిగాలని షర్మిల నిర్ణయించుకున్నారు.

# ఎమ్మెల్యేను అడ్డుకున్న ఆశా వర్కర్లు

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా జిన్నారం గుమ్మడిదల మండలంలో ఎమ్మెల్యేకు నిరసన సెగ తగిలింది. జిన్నారం గుమ్మడిదల మండలంలోని పలు అభివృద్ధి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు వచ్చిన పఠాన్ చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని ఆశా వర్కర్లు అడ్డుకున్నారు. పోలీసులు వారిని ఆశా వర్కర్లను పక్కకు తీసికెళ్లిపోయారు. ఆశా వర్కర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నిరసన కారులు నినాదాలు చేసారు.

# ప్రమాదకరంగా హనుమంతపురం రోడ్డు

**తిరుపతి** పిచ్చాటూరు మండలం ఎస్ఎస్బి పేట హనుమంతపురం రోడ్డు గుంతలమయంగా ఉంది. ప్రమాదాలకు నిలయంగా మారింది.

హనుమంతపురం రోడ్డుకు కంకర తోలి.. పనులు మధ్యలో ఆపేశారు. దీంతో కంకర రోడ్డు గుంతలమయంగా ఏర్పడింది. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచింది. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు రోడ్డు పనులు పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ కులగణన అస్త్రం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మరికొన్ని రోజుల్లో జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికలతోపాటు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్న వేళ కులగణన అంశం ప్రస్తుతం కీలకంగా మారింది. ఇటీవల బిహార్‌లో అధికారంలో ఉన్న నితీశ్ కుమార్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో కులగణన చేపట్టి నివేదికను విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు రాష్ట్రాలు కులగణన చేపట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఒడిశాలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ఇప్పటికే ఓబీసీ గణన చేపట్టగా త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ కూడా కులగణన అంశాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుని బీజేపీని ఇరుకున పడేయాలని చూస్తోంది. అయితే కులగణన నిర్వహించేందుకు బీజేపీ వ్యతిరేకం కావడంతో అదే తమ ఎన్నికల్లో ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని హస్తం పార్టీ యోచిస్తోంది. ఇక త్వరలోనే ఎన్నికలు జరగనున్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో మరోసారి అధికారం దక్కించుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ కులగణననే ప్రధాన అస్త్రంగా మార్చుకోవాలని చూస్తోంది. బిహార్ తరహాలోనే ఆ రాష్ట్రాల్లో కూడా కులాల వారీగా లెక్కలు తేల్చాలని యోచిస్తోంది. ఈ మేరకు తాజాగా రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ ప్రకటించారు. శుక్రవారం జైపూర్‌లో జరిగిన రాష్ట్ర పార్టీ సమావేశం తర్వాత అశోక్ గెహ్లాట్ వెల్లడించారు. కులగణన వ్యవస్థను తీసుకుస్తామని రాయపూర్‌లో జరిగిన కాంగ్రెస్ సదస్సులో రాహుల్ గాంధీ స్పష్టం చేశారని అశోక్ గెహ్లాట్ గుర్తు చేశారు. అందుకు అనుగుణంగా ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కులగణన జరిపిస్తామని తెలిపారు. జనాభా ఆధారంగా వ్యక్తుల భాగస్వామ్యం ఉండాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని అశోక్ గెహ్లాట్ పేర్కొన్నారు. బిహార్ తరహాలోనే కుల ఆధారిత జనగణన నిర్వహణకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. మరోవైపు ఇప్పటికే ఛత్తీస్‌గఢ్‌లోని కాంకెర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా కులగణన గురించి మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లో తిరిగి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రాష్ట్రంలో కులగణన చేపడతామని ప్రియాంక గాంధీ ప్రకటించారు. మరోవైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గ్రేటర్ ద పాపులేషన్ గ్రేటర్ ది రైట్స్ అంటూ కొత్త నినాదాన్ని రాహుల్ గాంధీ ఇచ్చారు. ఇక కులగణనను బీజేపీ సమర్థించడం లేదు. కుల ప్రాతిపదికపై హిందువులను విభజించేందుకే ప్రతిపక్ష పార్టీలు కులగణన డిమాండ్‌ను తెరపైకి తీసుకువస్తున్నాయని కాషాయ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. కులాల ఆధారంగా బీజేపీ ఓటు బ్యాంకును కొల్లగొట్టే ఎత్తుగడగా ఆరోపించింది. ఇక అసోంలో దేశీయ ముస్లిం సబ్ గ్రూపుల ప్రయోజనాల కోసం సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించనున్నట్టు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ప్రకటించారు.

# ఇజ్రాయిల్ మీదకు సుమారు 5 వేల రాకెట్ల ప్రయోగం

**గాజా :** ఇజ్రాయిల్ మీదకు సుమారు 5 వేల రాకెట్లను ప్రయోగించినట్లు హమాస్ గ్రూపు తెలిపింది. ఆ దేశంపై ఆపరేషన్ అల్ అక్సా ఫ్లడ్ చేపట్టినట్లు హమాస్ వెల్లడించింది. గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయిల్ నగరాల దిశగా కేవలం తొలి 20 నిమిషాల్లోనే దాదాపు 5 వేల రాకెట్లను ఫైర్ చేసినట్లు హమాస్ వెల్లడించింది. సుమారు రెండు గంటల పాటు ఆ ఫైరింగ్ ఏకధాటిగా కొనసాగినట్లు తెలుస్తోంది. దక్షిణ బోర్డర్ వద్ద హమాస్ విధ్వంసానికి దిగడంతో.. ఇజ్రాయిల్ అప్రమత్తమైంది. యుద్ధాన్ని ప్రకటిస్తూ రణగర్జన చేసింది. హమాస్ మిలిటెంట్లు చొరబడిన ప్రాంతాల్లో ఐడీఎఫ్ దళాలు రంగంలోకి దిగాయి.

# ఘర్షణకు దారి తీసిన పహిల్వాన్ల వాగ్వాదం

**హైదరాబాద్** ఎల్బీ స్టేడియంలో రెండు వర్గాలు ఘోరంగా కొట్టుకున్నారు. ఇది చూసిన ప్రేక్షకులు పరుగులు పెట్టారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన మోదీ కేసరి దంగల్(కుస్తీ) పోటీల్లో వివాదం చెలరేగింది. ఓ పక్క మ్యాచ్ జరుగుతుండగా.. ఇద్దరు పహిల్వాన్ల మధ్య వాగ్వాదం జరిగి, పరస్పరం దాడులు చేసుకున్నారు. కుర్చీలతో ఇరువర్గాలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోగా.. పలువురికి గాయాలయ్యాయి. పహిల్వాన్ల దాడులతో భయాందోళనకు గురైన ప్రేక్షకులు స్టేడియం నుంచి బయటకు పరుగులు తీశారు. పోలీసులు ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నారు.

# రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల ?

**హైదరాబాద్** తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు రెండురోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. 8 నుంచి 10వ తేదీలోపు ఏ క్షణమైన షెడ్యూల్ విడుదల కావచ్చని ఈసీ వర్గాలు తెలిపాయి.తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఈ ఎన్నికల ప్రక్రియ నవంబర్ రెండోవారంలో మొదలై డిసెంబర్ మొదటి వారంలో ముగుస్తుందని ఈసీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా వెల్లడించింది. రాజస్థాన్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మిజోరంలో పోలింగ్ ఒకే దశలో నిర్వహించాలని ఈసీ ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం. ఛత్తీస్గఢ్లో రెండు దశల్లో నిర్వహించనున్నట్టు తెలిసింది. 2018లో కూడా ఇలాగే పోలింగ్ నిర్వహించారు.

# దసరా ఉత్సవాల వరకు ఈవోగా భ్రమరాంబ

**విజయవాడ** విజయవాడ దుర్గగుడి ఈవో భ్రమరాంబను బదిలీ చేస్తూ, కొత్త ఈవోగా ఎం.శ్రీనివాస్ను నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం వైద్యశాఖలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ను అక్కడి నుంచి రిలీవ్ చేయాల్సి ఉంది. ఆ తర్వాత దేవాదాయశాఖ ఆదేశాలతో ఈవోగా బాధ్యతలు తీసుకోవాలి. ప్రస్తుతం ఆయన రిలీవ్ కాని నేపథ్యంలో దసరా ఉత్సవాల వరకు భ్రమరాంబ ఈవోగా కొనసాగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# పసి పిల్లలకు లైంగిక విద్యపై అవగాహన

**సిద్దిపేట :** మాటిమాటికి తడుముతుంటే ముద్దు చేస్తున్నారేమో అనుకుంటారు. అది రాక్షస స్పర్శ అని తెలియని పసితనం పాపం. ఏవేవో మాటలు చెబుతూ ఒంటిమీద చేతులేస్తే అది ప్రేమని సరిపెట్టుకుంటారు. వాళ్ళు అది కాటేసే కర్కసత్వమని ఆలోచించని అమాయకత్వం వారిది. ఆ పసి పిల్లలకు లైంగిక విద్యపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.పసికందులపై అత్యాచారం, చిన్న పిల్లలపై లైంగిక హింస, మేనమామే కోడలితో అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన. ఇవన్నీ మనం పేపర్లో నిత్యం చదివేవి. చదివి కలక చెందుతాం తప్ప వీటిపై పిల్లలకి అవగాహన కల్పించాలని ఎప్పుడూ అనుకోము. ఈ దుర్ఘటనలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ ని కలిచివేసేవి. వారిపై అఘాయిత్యం జరిగిందని వారు గుర్తించలేరు. సమస్య పెద్దదైతే తప్ప ఇవి తల్లిదండ్రుల దృష్టికి రావు. వీటిని నివారించడానికి నడుము కట్టారు లిల్లీ మేరి. ఈ అంశంపై తమ తోటి సహాధ్యాపకులతో, స్నేహితులతో, బంధువులతో చర్చలు జరిపింది ఆమె. అందులో అందరూ అవగాహన కల్పించాలని చెప్పారే కానీ దీనిపై అవగాహన కల్పిస్తున్న వారు కొద్దిమంది అని తెలుసుకుంది. ఎంతోమంది చిన్నారులు రాక్షసత్వానికి బాధితులే అని తెలుసుకుంది అన్నారు డాక్టర్ లిల్లీ మేరి.

### ప్రతికూల పరిస్థితులు:

పిల్లలకు శిక్షణ ఇవ్వడానికి వెళ్ళినప్పుడు కొన్నిచోట్ల పరిస్థితి భిన్నంగా ఉండేది. మీరు పిల్లలకు లేనిపోని ఆలోచన తీసుకువచ్చి చిన్న విషయం కూడా అనుమానించేలా చేస్తున్నారు. మా పాఠశాలలో ఇవి అవసరం లేదు.

మా స్కూల్లో పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకుంటామని వారికి సమాధానాలు ఎదురయ్యేవి. మేం పిల్లలకేం అసభ్యకర విషయాలు చెప్పము. లైంగిక హింస నుంచి వారిని వారు ఎలా కాపాడుకోవాలో శిక్షణ ఇస్తామని లిల్లీ మేరి వారిని ఒప్పించేవారు. ఇప్పటివరకు సుమారు 20 వేల మంది చిన్నారులకు దీనిపై ఉచితంగా అవగాహన కల్పించారు లిల్లీ మేరి.

### ఎలా గుర్తించాలి ..ఏం చెప్పాలి

లైంగిక హింసకు గురైన చిన్నారులను పెద్దలు ఎలా గుర్తించాలి. పిల్లలు వారిని వారు ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పిస్తారు.

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఏమి గమనించాలి:

(1). పిల్లలు ఎప్పుడూ లేనివిధంగా ఎవరిని దగ్గరకు రానివ్వకపోవడం, భయము, చికాకుతో ఉండటం చురుకుదనం తగ్గటం ఇలాంటి ప్రవర్తనా పరమైన మార్పులు గుర్తించాలి. (2). తరగతి గదిలోని మాస్టారు వచ్చినప్పుడు ఇష్టపడకపోవడం. (3). ఇంటికి ఎవరైనా పెద్దలు వస్తే తలుపులు ముయ్యడం, వారికి దూరంగా వెళ్లడం వంటివి చేస్తున్న.., (4). ఎప్పుడు ఒకరి ఇంటికి వెళ్లి అక్కడికి వెళ్లడం మానేసిన ఏమి జరిగిందో అడగాలి.



### సోషల్ మీడియాను షేక్ చేస్తోన్న

# హనీ రోజ్

నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన వీరసింహారెడ్డి తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల ముద్దుగుమ్మ హనీ రోజ్. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లో బాలకృష్ణ మరదలిగా నటించి మెప్పించింది హనీ రోజ్. అందంతోనే కాదు అభినయంతో ఆకట్టుకుంది హనీ రోజ్. ఆ తర్వాత ఈ చిన్నది తెలుగులో పెద్దగా నటించలేదు. మొదటి తో ఆకట్టుకున్న హనీ రోజ్.నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన వీరసింహారెడ్డి తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల ముద్దుగుమ్మ హనీ రోజ్. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లో బాలకృష్ణ మరదలిగా నటించి మెప్పించింది హనీ రోజ్. అందంతోనే కాదు అభినయంతో ఆకట్టుకుంది హనీ రోజ్. ఆ తర్వాత ఈ చిన్నది తెలుగులో పెద్దగా నటించలేదు. మొదటి తో ఆకట్టుకున్న హనీ రోజ్. ఆతర్వాత తెలుగులో నటించలేదు హనీ రోజ్. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది హనీ రోజ్. రోజు రకరకాల ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుకుంటుంది . తాజాగా హనీ రోజ్ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ప్రస్తుతం మలయాళంలో లు చేస్తోంది హనీ రోజ్. ఇదిలా ఉంటే త్వరలోనే ఓ తెలుగు లో హనీ నటించనుందని తెలుస్తోంది.

### ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో

# చిరంజీవి-సురేఖ దంపతులు



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ, సొట్ట బుగ్గల సుందరి లావణ్య త్రిపాఠి పెళ్లి బంధంతో ఒక్కటి కాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వారి నిశ్చితార్థం అయిపోయింది. ఇప్పుడు పెళ్లి వేడుకలు కూడా ప్రారంభమైపోయాయి. నిన్న సాయంత్రం వరుణ్, లావణ్యల ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌ను కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో మెగా, అల్లు ఫ్యామిలీ సభ్యులంతా పాల్గొన్నారు. ఈ మేరకు వరుణ్ తేజ్ పెదనాన్న, మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. అందమైన ఫొటోలు కూడా షేర్ చేశారు. ఈ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో చిరంజీవి-సురేఖ దంపతులు, నాగబాబు-పద్మజ దంపతులు, చిరంజీవి ఇద్దరు చెల్లెల్లు, వారి భర్తలు, పిల్లలు సహా రామ్ చరణ్, ఉపాసన, సాయిధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అల్లు శిరీష్, సుస్మిత కొణిదెల, శ్రీజ కొణిదెల, నిహారిక కొణిదెల, చిరంజీవి తల్లి అంజనాదేవి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి జంటకు ఈ ఏడాది జూన్ 9వ తేదీన హైదరాబాద్‌లోని నాగబాబు స్వగృహంలో జరిగింది. ఈ నిశ్చితార్థ వేడుకలో ఇరు కుటుంబాల సభ్యులు, చిరంజీవి, అల్లు అరవింద్ సహా కొద్దిమంది బంధుమిత్రులు మాత్రమే పాల్గొన్నారు. కాగా, నిశ్చితార్థం జరిగిన మూడు నాలుగు నెలల్లో వరుణ్, లావణ్య జంట పెళ్లి పీటలు ఎక్కుతారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఇటలీలో పెళ్లి వేడుక జరగనుందని అన్నారు.



### బాలయ్యకు జోడీగా

# కాజల్ అగర్వాల్

## బాలయ్య సినిమాలో విలన్‌గా అర్జున్ రాంపాల్

మాములుగా బాలయ్య అంటేనే ఒక ఎనర్జీ. లాజిక్‌లు గట్రా పక్కన పెడితే బాలయ్య ఊరమాస్ ఫైటింగ్స్‌కు జనాల్లో పిచ్చ క్రేజ్ ఉంటుంది. ఒక్క తన్ను తంతే సుమోలో గాల్లో ఎగరడాలు, తొడ గొడితే రైల్లు వెనక్కు వెల్లడాలు ఇలా ఇవన్నీ వేరే వాళు చేస్తే అతి అనిపిస్తుంది కానీ.. బాలయ్య చేస్తే మట్టుకు థియేటర్‌లో అలాంటి సీన్లకు విజిల్స్ పడతాయి. మరీ ముఖ్యంగా ఆయన విలన్స్‌తో చెప్పే డైలాగ్స్.. వార్నింగ్స్ వేరే లెవల్లో ఉంటాయి. ఇక ఆయన విలన్లు కూడా బాలయ్యకు ధీటుగా ఊరమాస్‌గా ఉంటారు. అయితే తాజాగా భగవంత్ కేసరి విలన్ లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో విలన్ సూటు బూటు వేసుకుని క్లాస్ లుక్‌లో ఉన్నాడు. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈ సినిమాలో విలన్‌గా నటిస్తున్నాడు. మొదటి నుంచి బాలయ్యను అంత ఊరమాస్‌గా చూపించి.. విలన్‌ను ఇంత క్లాస్‌గా చూపించడంతో అభిమానులు ఒక్క సారిగా షాక్ అయ్యారు. మరోవైపు ఇలాంటి క్లాస్ విలన్‌తో బాలయ్య వేట ఎలా ఉంటుందోఅని అమితాసక్తి చూపిస్తున్నారు. ఇక ఈ సినిమా ట్రైలర్ ఆదివారం రాత్రి 8 గంటల 16 నిమిషాలకు రిలీజ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఇక ఈ సినిమా బిజినెస్ ఓ రేంజ్‌లో జరుగుతుందని ఇన్‌సైడ్ టాక్. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు సుమారుగా రూ.60 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుగుతుందని తెలుస్తుంది. ఇక రెస్ట్ ఆఫ్ ఇండియా, ఓవర్సీస్ కలుపుకుంటే మరో రూ. 20 కోట్లు ఈజీగా బిజినెస్ జరుగుతుందట. మొత్తంగా చూసుకుంటే బాలయ్య కెరీర్‌లోనే అత్యధికంగా రూ.80 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుపుకుంటుందట. ఇది బాలయ్య కెరీర్‌లో ఆల్‌టైమ్ రికార్డు. పోటీగా లియో, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలున్నా ఈ రేంజ్‌లో బాలయ్య సినిమాకు బిజినెస్ జరుగుతుందంటే మాములు విషయం కాదు. అనీల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తుంది. శ్రీలీల కీలక పాత్ర చేస్తుంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను షైన్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నాడు.

### నవ్వు తెప్పిచ్చేలా

# ఫన్నీ పోస్టులు


సోషల్ మీడియాలో కొందరు పెట్టే పోస్టులు చాలా చమత్కారంగా ఉంటాయి. అందులోనూ కొందరు డిజిటల్ క్రియేటర్లు రూపొందించే కంటెంట్‌లో లోపాలను వెతుకుతూ, లేదంటే ఎగతాళి చేస్తూ కొందరు నెటిజనులు పెట్టే పోస్టులు మరీ చమత్కారంగా నవ్వు తెప్పిస్తాయి. మీ క్రియేటివీకి ఒక దండంరా బాబూ అనేలా ఉంటాయి. తాజాగా ఎక్స్‌లో వైరల్ అవుతోన్న ఒక పోస్ట్ చేస్తూ ఇదే అనిపిస్తుంది. ఇంత లోతుగా ఎలా ఆలోచిస్తారురా బాబూ అనిపిస్తుంది. దివంగత నటి, అతిలోక సుందరి శ్రీదేవి తెలుగులో ఎన్టీ రామారావు దగ్గర నుంచి చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ వరకు ఎంతో మంది హీరోల సరసన నటించారు. అయితే, బాలకృష్ణకు మాత్రం ఆమె హీరోయిన్‌గా నటించలేదు. దీనికి బాలకృష్ణ నిర్ణయమే కారణమనే వాదనలు ఇండస్ట్రీలో ఎప్పటి నుంచో ఉన్నాయి. తన తండ్రితో ఎన్నో సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన శ్రీదేవితో తాను ప్రేమికుడిగా, భర్తగా నటించలేనని బాలకృష్ణ అనేవారట. అసలు ఎన్టీఆర్‌కు భార్యగా నటించిన శ్రీదేవి తనకు తల్లితో సమానమని కూడా బాలయ్య అన్నారనే రూమర్లు ఉన్నాయి. ఇదే విషయం చెబుతూ ఎవరో డిజిటల్ క్రియేటర్ ఒక వీడియో చేశారు. అయితే, ఆ వీడియోను ఒక ఎక్స్ యూజర్ పోస్ట్ చేశారు. ఈ వీడియో ఆధారంగా వరుసలు కలుపుతూ జూనియర్ ఎన్టీఆర్‌కు జాన్వీ కపూర్ ఏమవుతారో లెక్కగట్టారు. 'బాలకృష్ణ గారికి తల్లి లాంటిది అంటే జూనియర్ ఎన్టీఆర్‌కి నాయనమ్మ. నాయనమ్మ కూతురు జాన్వీ కపూర్.. జూనియర్ ఎన్టీఆర్‌కి అత్త అవుతుంది. మేనల్లుడు అత్తతో కాంబోనా.. వాట్ ద ఫ× ఇన్ గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఈజ్ గోయింగ్ ఆన్ హియర్ (అసలు ఇక్కడ ఏం జరుగుతోంది)' అంటూ సరదాగా ఎక్స్‌లో కామెంట్ చేశారు. అయితే, ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతుంది. చాలా మంది సరదాగా ఈ పోస్ట్‌కు స్పందిస్తున్నారు. ఇదే సమయంలో సీనియర్ ఎన్టీఆర్‌కు శ్రీదేవి మనవరాలిగా నటించిన విషయాన్ని కూడా కొందరు గుర్తుచేస్తున్నారు. ఏదేమైనా ఇలాంటి పోస్టులను సోషల్ మీడియాలో చూస్తుంటే ఇలా ఎలా ఆలోచిస్తారురా.. మీ తెలివి సంతకెల్లా అని అనిపిస్తుంటుంది.



### స్టోరీ డిమాండ్ మేరకే

# రెండో భాగం

దేవర రెండు భాగాలుగా రావడం కన్ఫర్మ్ అయిపోయింది. ఇన్నాళ్లూ గాసిప్‌గానే ఉన్న ఈ న్యూస్‌పై క్లారిటీ ఇచ్చారు కొరటాల శివ. మరి దేవర 2 పార్ట్స్ తారక్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్‌పై ఎలాంటి ప్రభావం చూపించబోతున్నాయి..? ఇటు వార్ 2తో పాటు అటు ప్రశాంత్ నీల్ ల డేట్స్ విషయంలో ఇబ్బందులు రానున్నాయా..? దీన్ని ఎన్టీఆర్ ఎలా బ్యాలెన్స్ చేయబోతున్నారు..? దర్శకులందరి చూపు ఇప్పుడు సీక్వెల్స్‌పై పడుతుంది. రెండు భాగాలుగా లు చేయడం అనేది కామన్ అయిపోయింది. దేవర రెండు భాగాలుగా రావడం కన్ఫర్మ్ అయిపోయింది. ఇన్నాళ్లూ గాసిప్‌గానే ఉన్న ఈ న్యూస్‌పై క్లారిటీ ఇచ్చారు కొరటాల శివ. మరి దేవర 2 పార్ట్స్ తారక్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్‌పై ఎలాంటి ప్రభావం చూపించబోతున్నాయి..? ఇటు వార్ 2తో పాటు అటు ప్రశాంత్ నీల్ ల డేట్స్ విషయంలో ఇబ్బందులు రానున్నాయా..? దీన్ని ఎన్టీఆర్ ఎలా బ్యాలెన్స్ చేయబోతున్నారు..? దర్శకులందరి చూపు ఇప్పుడు సీక్వెల్స్‌పై పడుతుంది. రెండు భాగాలుగా లు చేయడం అనేది కామన్ అయిపోయింది. తాజాగా దేవర కూడా 2 పార్ట్స్ అంటూ కన్ఫర్మ్ చేసారు కొరటాల శివ. స్టోరీ డిమాండ్ మేరకే రెండో భాగం చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ లెక్కన తారక్ ఖాతాలో మరో చేరినట్లే.. అంటే దేవర కోసం మరో ఏడాదైనా అందుబాటులో ఉండాల్సిందే. ఎన్టీఆర్ డేట్స్ ఇచ్చింది కేవలం దేవరకు మాత్రమే.. అది కూడా జనవరి లోపు పూర్తవుతుందని అంచనా వేసారు అభిమానులు. ఆ తర్వాత వార్ 2, ప్రశాంత్ నీల్ లతో తారక్ బిజీ అవుతారని అనుకున్నారంతా. కానీ సడన్‌గా దేవర 2 రావడంతో.. డేట్స్ మరో ఆర్నెల్లైనా ఎక్స్‌ట్రా ఇవ్వాల్సిందే. ఈ ప్రభావం ఇటు వార్ 2తో పాటు ప్రశాంత్ పై పడక తప్పదు. ఈ మధ్యే హైదరాబాద్ వచ్చి ఎన్టీఆర్‌ను కలిసారు వార్ 2 దర్శకుడు అయన్ ముఖర్జీ. అన్నీ కుదిర్తే డిసెంబర్ నుంచి షూటింగ్ అనుకున్నారు. మరోవైపు 2024 మే తర్వాత తారక్ సెట్స్‌పైకి వస్తుందని చెప్పారు ప్రశాంత్ నీల్. ఇంత బిజీ షెడ్యూల్‌లో దేవర 2 పూర్తి చేసి.. వార్ 2, ప్రశాంత్ లకు ఎన్టీఆర్ డేట్స్ ఎప్పుడిస్తారనేది ఆసక్తికరంగా మారిందిప్పుడు.




## జయా బచ్చన్ అంటే తనకు భయం

తన భార్య జయా బచ్చన్ గురించి బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జయా బచ్చన్ అంటే తనకు చాలా భయమని చెప్పారు. బిగ్‌బీ హోస్ట్ చేస్తున్న 'కౌన్ బనేగా కరోడ్ పతి' టాక్ షోకు ఏ రేంజ్‌లో రెస్పాన్స్ ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ షో ద్వారా అమితాబ్ తన వ్యక్తిగత విషయాలను కూడా అప్పుడప్పుడూ షేర్ చేసుకుంటున్నారు. ఈ టాక్ షోలో ఇప్పటివరకు వచ్చిన 14 సీజన్‌లు ఊహించని స్థాయిలో రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఇక ఇప్పుడు 15వ సీజన్ నడుస్తోంది. తాజా సీజన్‌లో 40వ ఎపిసోడ్‌లో చత్తీస్‌గఢ్‌కు చెందిన జయా పటేల్ అనే మహిళ పాల్గొంది. ఈ సందర్భంగా కంటెస్టెంట్‌ను 'మీరు ఓ టీచర్ అయితే ఎలా ఉంటారు..? స్ట్రిక్ట్‌గానా.. లేక సరదాగా ఉంటారా..?' అని అమితాబ్ ప్రశ్నించారు. దానికి ఆమె 'సార్, నేను టీచింగ్ చేసేటప్పుడు కఠినంగానే వ్యవహరిస్తాను. మిగతా సమయాల్లో సాధారణంగా కూల్‌గానే ఉంటాను' అంటూ చెప్పుకొచ్చింది. అనంతరం కంటెస్టెంట్ జయా పటేల్.. బిగ్‌బీని కూడా జయా బచ్చన్ గురించి ప్రశ్నించింది. దీనికి బిగ్‌బీ సమాధానమిస్తూ.. 'ఆమె (జయా బచ్చన్) నా పట్ల చాలా స్ట్రిక్ట్‌గానే ఉంటుంది. అయినా ఇలాంటి ప్రశ్నలు ఎందుకు అడుగుతారు. ఆమెతో కలిసి ఈ షో చూసేటప్పుడు నాకు ఉంటుంది. ఆ సీన్ తలచుకుంటుంటేనే నాకు భయంగా ఉంది. అందుకే వ్యక్తిగత విషయాల గురించి పెద్దగా బయటకు చెప్పను' అంటూ అమితాబ్ సరదాగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం బిగ్‌బీ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

# బిఎల్ఆర్ ని ఓడించాలంటే ఆర్ఎల్ఆరే కరెక్ట్

**- కాంగ్రెస్ పార్టీకి ఆర్ఎల్ఆర్ చేసిన సేవలే గట్టెక్కిస్తాయి - ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి నే కరెక్ట్**

**- ఆర్ ఎల్ ఆర్, బి ఎల్ ఆర్ మధ్య గట్టి పోటీ - ఆర్ ఎల్ ఆర్ తప్ప ఎవరికీ ఇచ్చినా ఓటమి తప్పదు**



**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి ని అధిష్టానం ప్రకటించడంతో ప్రజలతో సత్సంబంధాలు పెంచుకుంటూ వారిని మచ్చిక చేసుకుంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని నేనున్నాను అనే భరోసా ఇస్తూ ప్రజలకు ఒక ధైర్యాన్ని అందిస్తూ ప్రజా సమస్యలపై ముందుంటానని భరోసా కనిపిస్తూ ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకు వెళ్తున్న బండారి లక్ష్మారెడ్డి నీ ఢీకొనే సత్తా కాంగ్రెస్ పార్టీ నుంచి కేవలం రాగిడి లక్ష్మారెడ్డి కే ఉన్నదన్న ప్రచారం ఉప్పల్ నియోజకవర్గం లో జోరుగా జరుగుతుంది. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే సత్తా ఉన్న నాయకుడు ఆర్ ఎల్ ఆర్ మాత్రమే అని ఇతరులకు ఎవరికి టికెట్ కేటాయించిన ఓటమి తప్పదని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హై కమాండ్ దృష్టికి తీసుకు వెళుతున్నారు.

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ మధ్య గట్టి పోటీ ఉంటుందని బిజెపి పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అధిష్టానం టికెట్టు కేటాయిస్తుందన్న వార్తలు వినిపిస్తున్నాయి.


మరి ఆర్ ఎల్ ఆర్ ,బి ఎల్ ఆర్ లు తట్టుకునే శక్తి బిజెపి పార్టీ అభ్యర్థి కి ఉంటుందా.? ఈ ఎన్నికల్లో ప్రజాబలంతోపాటు ధన బలం కూడా ఎక్కువగానే ఉండాలని ఇప్పటికే బి ఎల్ ఆర్ ధనాన్ని మంచినీళ్ళ పంచడం జరుగుతుందన్న ప్రచారం జరుగుతోంది. ధన బలాన్ని బిజెపి పార్టీ అభ్యర్థి తట్టుకోగలడా.? రాగిడి లక్ష్మారెడ్డి ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీకి, మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తూ కార్యకర్తల బలాన్ని పార్టీకి అందిస్తూ పార్టీ కార్యక్రమాలను జయప్రదం చేస్తూ మధురా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తనకంటూ బలాన్ని బలగాన్ని తయారుచేసుకొని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి కె పూర్తి అవకాశాలు ఉన్నాయని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై పోరాడుతూ బీఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ అన్ని విధాల ప్రజలకు తనకు తోచిన సహాయ సహకారాలు అందిస్తూ పార్టీకి మధురా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు దగ్గరై బిఎల్ఆర్ కు తానే పోటీ అని ఆర్ ఎల్ ఆర్ నిరూపించుకుంటున్నారు. తనకు సాటి కాంగ్రెస్ పార్టీలో ఎవరూ లేరని ఇప్పటికే ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లో తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీని ఉప్పల్ నియోజకవర్గంలో నిలబెట్టిన ఏకైక నాయకుడు బస్తీ నిద్ర కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ సమస్యలపై అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డికి అధిష్టానం టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ మధ్య పోటీ ఉంటుందని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిఎల్ఆర్ ను గెలిపించుకుంటారు.బండారి లక్ష్మారెడ్డి ఇప్పటికే ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని కుల సంఘాల నాయకులతో కాలనీ అధ్యక్షులతో యువజన సంఘాల నాయకులతో మహిళా నాయకులతో చర్చలు జరిపారని నియోజకవర్గస్థాయి సమావేశాలు కూడా ఏర్పాటు చేస్తూ



ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఏది ఏమైనా ఉప్పల్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో రాజకీయాలు రసవత్తరంగా ఉంటాయని ఎవరు ఎప్పుడు ఎక్కడ ఏ పార్టీలో చేరుతారో కూడా అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని ఆర్ఎల్ఆర్, బిఎల్ఆర్ ఈ రెండు పేర్లు ను మాత్రమే ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు మాట్లాడుతున్నారని రానున్న రోజుల్లో పోటీ రసవత్తరంగా ఉంటుందని అధికార పార్టీ మరోసారి ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవెయ్యాలన్న సంకల్పంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ కూడా అందుకు భిన్నంగా ఉప్పల్ నియోజకవర్గంలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని కార్యకర్తల్లో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ భరోసా ఇచ్చిన పథకాలను ప్రచారం చేసుకుంటూ తనదైన శైలిలో రాగిడి లక్ష్మారెడ్డి దూసుకుపోతున్నారు. మరి ప్రజలు ఎటువైపు నిలబడతారో వేచి చూడాలి.

# క్రూ మాడ్యూల్ పరీక్షకు ఇస్రో సిద్ధం

**- మాడ్యూల్‌కు చెందిన ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేసిన ఇస్రో**



**హైదరాబాద్:** అంతరిక్షంలోకి వ్యోమగాముల్ని పంపేందుకు ఇస్రో ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. దీని కోసం గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టింది. అయితే ఆ ప్రాజెక్టులో కీలకమైన క్రూ మాడ్యూల్ పరీక్షకు ఇస్రో సిద్ధమైంది. నింగిలోకి వెళ్లి వచ్చే వ్యోమగాములకు చెందిన క్రూ మాడ్యూల్‌ను ఇస్రో త్వరలో పరీక్షించనున్నది. గగన్‌యాన్ మిషన్‌కు చెందిన టెస్ట్ వెహికల్ అబోర్ట్ మిషన్-1(టీవీ-డీ1) రూపుదిద్దుకున్నది. టీవీ-డీ1 మాడ్యూల్‌ను లాంచింగ్ కాంప్లెక్స్‌కు చేర్చారు. ఆ మాడ్యూల్‌కు చెందిన ఫొటోలను ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేసింది. పీడనం లేనటువంటి క్రూ మాడ్యూల్ లోనే వ్యోమగాములు నింగిలోకి వెళ్తారు. అయితే ప్రస్తుతం టెస్టింగ్ కోసం ఆ మాడ్యూల్‌ను నింగిలోకి పంపి, మళ్లీ భూమిపై దించనున్నారు. ఈ పరీక్ష సమయంలో ఆ మాడ్యూల్ బంగాళాఖాతంలో ల్యాండ్ అవుతుంది. సముద్రం నుంచి ఇండియన్ నేవీ ఆ మాడ్యూల్ మెషన్‌ను తీసుకురానున్నట్లు ఇస్రో ఓ ప్రకటనలో తెలిపింది. టీవీ-డీ1మాడ్యూల్ నిర్మాణం తుది దశలో ఉందని, ఈ మాడ్యూల్ 17 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత.. అబార్ట్ సీక్వెన్స్‌లో భాగంగా మళ్లీ భూమి మీదకు వస్తుందని ఇస్రో తెలిపింది. పారాచూట్ల సాయంతో అది దిగుతుంది. శ్రీహరికోట నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర ప్రాంతంలో ఆ మాడ్యూల్ ల్యాండ్‌కానున్నది. ప్రస్తుతం క్రూ మాడ్యూల్‌ను బెంగుళూరులోని ఇస్రో సెంటర్‌లో టెస్టింగ్ చేశారు. టెస్ట్ ఫ్లయిట్ సక్సెస్ అయిన తర్వాత గగన్‌యాన్ మిషన్ చేపట్టనున్నారు.

## నిద్రాణస్థితిలో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు

**- చంద్రయాన్-3 ప్రాజెక్టు కథ ముగిసినట్లే**

**- ల్యాండర్, రోవర్‌లు మేల్కొంటాయన్న నమ్మకం లేదు**

**- ఇస్రో మాజీ ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** చంద్రయాన్-3 ప్రాజెక్టులో భాగంగా చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుమోపిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రాణస్థితిలో ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే వాటిని మేలుకొల్పేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఇప్పటివరకూ కూడా ఎలాంటి సిగ్నల్స్ రాలేవు. వాస్తవానికి సెప్టెంబర్ 22న చంద్రుడిపై సూర్యోదయం అయింది. కానీ ల్యాండర్, రోవర్‌లు నిద్రాణస్థితిలో నుంచి ఇంకా మేల్కొవడం లేదు. ఫలితం కనిపించడం లేదు. ఈ తరుణంలో ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ ఏఎస్ కిరణ్ కుమార్ చంద్రయాన్-3 ప్రాజెక్టుపై తన స్పందనను తెలియజేశారు. ల్యాండర్ విక్రమ్, రోవర్ ప్రజ్ఞాన్‌లు మేల్కొవడంపై ఇక ఆశలు కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ ప్రతిష్టాత్మకంగా పంపిన చంద్రయాన్-3 ప్రాజెక్టు ఇక ముగిసిపోయినట్లేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఎస్ కిరణ్ కుమార్ ఓ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలు పంచుకున్నారు. జాబిల్లిపై అడుగుపెట్టిన ల్యాండర్, రోవర్‌లు మేల్కొంటాయన్న నమ్మకం లేదని అన్నారు. ఒక వేళ అవి మేల్కోవాల్సి వచ్చినట్లైతే ఇప్పటికే ఆ పని జరిగి ఉండేదని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు అవి నిద్రాణ స్థితి నుంచి బయటకు వచ్చే అవకాశం లేదని కిరణ్ కుమార్ చెప్పారు. అలాగే చంద్రయాన్-3 ప్రాజెక్టును విశాల దృక్కోణంలో చూసినప్పుడు ఇప్పటికే అనుకున్న ఫలితం వచ్చేసిందని అన్నారు. అలాగే ఏ దేశానికి కూడా సాధ్యం కాని రీతిలో దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ అడుగుపెట్టిందని పేర్కొన్నారు. అయితే ఇప్పటికే జాబిల్లి నుంచి విలువైన సమాచారం మనకు అందిందని.. ఇది కచ్చితంగా ఉపయోగపడే సమాచారమని పేర్కొన్నారు. అలాగే ఆ తర్వాత చేపట్టే ప్రాజెక్టుల్లో విజ్ఞానపరంగా, ప్లానింగ్ పరంగా చూసుకున్నట్లైతే ఆ ప్రాంతానికి సంబంధించి సేకరించినటువంటి సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అంతేకాదు చంద్రుడి నుంచి నమూనాలను తీసుకువచ్చే అవకాశాలపై కిరణ్ తన స్పందనను తెలియజేశారు. అయితే భవిష్యత్తులో అలా తీసుకురావడం సాధ్యం కావచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. సాంకేతికపరంగా సామర్థ్యాలు పెరగడంతోనే చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతంగా జరిగిందని అన్నారు. అలాగే భవిష్యత్తులో జాబిల్లి నుంచి నమూనాలను సేకరించి భూమిపైకి తీసుకొచ్చే ప్రాజెక్టులు కూడా కచ్చితంగా ఉంటాయని పేర్కొన్నారు. సాంకేతిక అభివృద్ధి ఆధారంగా భవిష్యత్తులో ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశాలు ఉంటాయని వెల్లడిం చారు. ఇదిలా ఉండగా.. భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి చంద్రయాన్-3 ఆగస్టు 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ల్యాండర్ విక్రమ్, రోవర్ ప్రజ్ఞాన్‌లు 14 రోజుల పాటు చంద్రుడి గురించి ముఖ్యమైన సమాచారాన్ని సేకరించి ఇస్రోకు పం టపించాయి. ఆ తర్వాత చంద్రుడిపై రాత్రి కావడం వల్ల సెప్టెంబర్ 2న రోవర్, 4న ల్యాండ'ర్‌ను శాస్త్రవేత్తలు నిద్రాణస్థితిలోకి తీసుకెళ్లారు. 14 రోజుల అనంతరం సెప్టెంబర్ 22న అక్కడ సూర్యోదయంకాగా. ఇస్రోశాస్త్రవేత్త లు వాటిబ్యాటరీలనుపూర్తిగా ఛార్జ్ చేసి నిద్రాణస్థితి నుంచి మేల్కొల్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# అంబర్ పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ V/S బిజెపి



**- బీఆర్ఎస్ పార్టీ అసమ్మతి నేతలను ఏకతాటికి తెచ్చేనా.?**

**- బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారా.?**

**- బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పథకాలే కాలేరు ను ఘట్టెక్కిస్తాయా?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అంబర్ పేట నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీలో అసమతి సెగలు రోజురోజుకు ఎక్కువ కావడంతో అసమతి నేతలు అందరూ కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వద్దకు వెళ్లి తమ సమస్యను విన్నవించుకున్నారని పార్టీ అభ్యర్థిని మారుస్తారా.? లేకుంటే బి ఆర్ ఎస్ పార్టీని వీడాలనుకుంటున్నామని ముక్తకంఠంతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వద్ద తమ ఆవేదనను వెల్లపుచ్చుకున్నట్టు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అంబర్ పేట నియోజకవర్గం అభ్యర్థి గా కాలేరు వెంకటేష్ ను ప్రకటించిన నాటి నుండి తీవ్ర అసమతి జ్వాలలు రగులుతూనే ఉన్నాయి. అంబర్ పేట లో బీఆర్ఎస్ పార్టీకి జనబలం మెండుగా ఉన్న అసమతి జ్వాలలు కూడా అదేస్థాయిలో ఉండడంతో ప్రస్తుత కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ లో పార్టీ రాష్ట్ర నాయకులతో కాలేరు వెంకటేష్ కి తలనొప్పులు తప్పవని పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు గుసగుసలు పెడుతున్నారు. పార్టీ నాయకత్వం అసమతి నేతలను పిలిచి మాట్లాడిన దాఖలాలు లేవని మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మిగతా పార్టీ నేతలు కూడా అభ్యర్థులను ప్రకటిస్తే అసమతి నేతలు బిజెపి వైపు చూస్తున్నారని సమాచారం. ఈ మధ్యకాలంలో రాష్ట్ర మాజీ మంత్రి కృష్ణ యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరిన విషయం తెలిసిందే.2018 ఎన్నికల్లో కాలేరు వెంకటేష్ ని గెలిపించిన పాత్రలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్ భూమిక చాలా కీలకమైనదని ఇప్పుడు అతను బిజెపి పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీలో చాలామంది నాయకులు కృష్ణ యాదవ్ బాటలో నడవాలని అసమతి నేతలు అందరూ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మరి బిజెపి పార్టీ అభ్యర్థిగా కిషన్ రెడ్డి లేక వారి సతీమణి కావ్య అయితే ఎన్నికల్లో కాలేరు వెంకటేష్ గెలవడం కష్టసాధ్యమవుతుందా.? 2018 ఎన్నికల్లో గెలుపోటములు నువ్వా నేనా అన్నట్టుగా బీఆర్ఎస్, బిజెపి పార్టీ మధ్య ఉండడంతో స్వల్ప మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేష్, విజయం సాధించారు. మరి ఇప్పుడు మాజీ మంత్రి కృష్ణ యాదవ్ బీఆర్ఎస్ పార్టీలో లేరు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు రాష్ట్ర నాయకులు అందరూ కాలేరుపై తీవ్ర అసమ్మతి నేతలు వేరే కుంపటి పెట్టి తమ గళాన్ని అధిష్టానానికి వినిపిస్తున్నారు. మరి కాలేరు విజయం సాధించాలంటే అంబర్ పేట నియోజకవర్గం ఓటర్లు పార్టీ అభ్యర్థి ని గట్టెక్కిస్తారా.? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. మరి కాలేరు వెంకటేష్, విజయం సాధించాలంటే పార్టీ నాయకుల బలం లేకుండా కార్యకర్తల బలం లేకుండా ఓటర్లు కాలేరు వెంకటేష్ ను గెలిపిస్తారా.? బిజెపి పార్టీ పై అలిగిన బీఆర్ఎస్ పార్టీలో చేరిన బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి కాలేరు విజయం కి సహకరిస్తారా.? బిజెపి పార్టీలో ఎంతో కరుడుగట్టిన వెంకటరెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడంలో ఆంతర్యం ఏమైనా ఉన్నదా.? అని ప్రజలు గుసగుసలు పెడుతున్నారు. ప్రజలతో సంబంధాలు పెంచుకొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల మధ్యనే ఉంటూ ఎక్కడ సమస్య ఉన్నా కూడా అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించడంలో కాలేరు వెంకటేష్ కు సాటి ఎవరూ లేరని మరి ఈ అసమ్మతి నేతలను కాలేరు వెంకటేష్, బుజ్జగించి తన వైపుకు తిప్పుకుంటే అంబర్ పేట నియోజకవర్గం లో తనకు విజయం తద్యమవుతుందని లేదంటే కాలేరు వెంకటేష్ కు తలనొప్పులు తప్పవని స్థానికులు సూచిస్తున్నారు. బిజెపి పార్టీ కూడా వ్యూహాన్ని అవలంబిస్తూ బీఆర్ఎస్ పార్టీ అసమ్మతి నేతలను పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందులోనే భాగంగా మాజీ మంత్రి కృష్ణ యాదవ్ పార్టీలోకి తీసుకొని తన చాకచక్యంతో తన అనుభవంతో తనకున్న రాజకీయ చతురతతో కొంతమంది బీఆర్ఎస్ సీనియర్ నాయకులను బిజెపి పార్టీలో చేర్పించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. మరి ఈ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం లో బిజెపి వర్సెస్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ ఉంటుందని కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల బలం లేకపోవడంతో అభ్యర్థిని ప్రకటించడంలో వెనక ముందు అవుతున్నారని ఈ రెండు పార్టీల మధ్య పోటీ ఉంటుందని మరి ఈసారి బీఆర్ఎస్ పార్టీ అంబర్ పేట లో జెండా ఎగరవేస్తుందా.? లేక కాషాయం జెండా అంబర్ పేట నియోజకవర్గం లో జెండా ఎగరవేస్తుందా చూడాలి. అంబర్ పేట నియోజకవర్గం లో ఏ పార్టీ అభ్యర్థి అయిన గెలవాలంటే నల్లేరు మీద నడక కాదని ఇక్కడ రాజకీయంగా నాయకులు చాలా అనుభవజ్ఞులని బీసీ ఓటర్లు అధిక శాతం ఉండడంతో కాలేరు వెంకటేష్ కి బిసి నినాదం గెలుపుకు సహకరిస్తుందా.? బిజెపి పార్టీ బీసీ అభ్యర్థిని ఈ ఎన్నికల్లో పోటీకి నిదుకుతుందా.? లేక రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పోటీ చేస్తారా.? బీఆర్ఎస్ పార్టీ అసమతి నేతలను ఒక తాటిపైకి తీసుకొని రాకపోతే కాలేరు వెంకటేష్ కి ఎన్నికల్లో గెలవడం సాధ్యం కాదని పార్టీ ప్రజలు బలంగా ఉంటేనే బీఆర్ఎస్ పార్టీకి విజయం చేకూరుతుందని లేదంటే పార్టీకి కష్టాలు తప్పవు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588